## ఘనంగా మొదటి కార్తీక సోమవారం పూజలు





శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి

బారులు తీరిన భక్తులు

2లో

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




మంగళవారం 5, నవంబర్ 2024 8 పేజీలు

# సూది మందులు ... గుచ్చేస్తున్నారు బాబోయ్...



## హద్దులు మీరుతున్న ఆర్ఎంపీలు

- విచ్చలవిడిగా యాంటీబయాటిక్‌ల వినియోగం
- ఆర్ఎంపీల క్లినిక్ లలో ఇన్ పేషెంట్లు
- విషమ పరిస్థితుల్లో చేతులెత్తేస్తున్న వైనం
- తేడా వస్తే సెటిల్మెంట్లు
- పేరొకరిది వైద్యం మరొకరిది
- చోద్యం చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు





చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమకు ఏ అనారోగ్యం వచ్చినా ముందుగా సంప్రదించేది ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్ఎంపీలనే అనడంలో అతిశయోక్తి లేదు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా ఏ సమయంలోనైనా ఇంటికి వచ్చి వైద్య చికిత్స చేసి డబ్బులు తర్వాత ఇచ్చినా తీసుకుంటారని ప్రజలు ఆర్ఎంపీలను నమ్మి వారి వద్దకు వెళ్తున్నారు. చర్ల మండలంలో వరుసగా జరుగుతున్న సంఘటనలు చూస్తే ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే అనిపిస్తుంది. చర్ల మండలంలో కొందరు ఆర్ఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేయడం వల్ల రోగుల ఆరోగ్య పరిస్థితి విషమిస్తుంది. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీలు తమ హద్దులను దాటి వచ్చీరాని వైద్యం చేస్తూ ఇంజెక్షన్లు చేస్తూ, సెలైన్ బాటిళ్లు పెడుతూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. జ్వర పీడితులు వస్తే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపమని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నా ఆ ఆదేశాలను పెడచెవిన పెట్టి జ్వరపీడితులకు అధిక మోతాదులో యాంటీబయాటిక్ ఇంజెక్షన్లు చేస్తున్నారు.

2లో




# సమయపాలన పాటించని ప్రభుత్వ వైద్యులు..

## అనారోగ్యంతో చిన్నపిల్లలు సైతం వైద్యుల కోసం ఎదురుచూపులు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పని చేసే అధికారులు సమయ పాలన పాటించకపోవడం పట్ల వివిధ రకాల వ్యాధులతో వచ్చే సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సత్తుపల్లి ప్రభుత్వ వైద్య శాలలో అధికారులు విధినిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏమాత్రం సమయ పాలన పాటించడం లేదని ఉదయం వారికి యిష్టం వచ్చినప్పుడు రావడం . మధ్యాహ్నం మూడు గంటలకే విధులకు డుమ్మాకొట్టి ప్రైవేట్ ప్రాక్టీస్కు వెళ్లిపోతున్నారని వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు అనారోగ్యంతో నానా ఇబ్బందులు పడుతున్నారని పలువురు బాహాటంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . సోమవారం ఉదయం 11 గంటల వరకు ఖాళీ కుర్చీలతో దర్శనం ఇవ్వడం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ ఒక్క అధికారి కూడా లేక పోవడం ఆశ్చర్యం . ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయా వైద్యులు సంబంధించిన సిబ్బంది ఉదయం 10: గంటలకు విధులకు హాజరై సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయంలో ఉండాలి.

2లో

# రెండు మండలాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మంత్రి పొంగులేటి



- కొత్తగూడెం మియాపూర్ వయా చంద్రుగొండ ఆర్టీసీ బస్సు పునః ప్రారంభ
- మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపిన ఇరు మండలాల ప్రజలు

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, మండలాల ప్రజల హైదరాబాద్ ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆకాంక్షను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నెరవేర్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఇరు మండలాల ప్రజల కోరిక మేరకు కొత్తగూడెం డిపో నుండి మియాపూర్ వరకు వయా చంద్రుగొండ, ఎర్రగుంట, వియ్యం బంజర్, మీదుగా సూపర్ డీలక్స్ ఆర్టీసీ బస్ సర్వీసును ప్రారంభించారు. రెండు సంవత్సరాల పాటు యధాతథంగా నడిపిన బస్సును ఆక్యుపెన్సీ పేరుతో నూతనంగా వచ్చిన డిపో మేనేజర్ బస్ సర్వీస్ ను రద్దు చేశారు. దీంతో ఇరు మండలాల ప్రజలకు రవాణా కష్టాలు మళ్లీ మొదలయ్యాయి.


ఆక్యుపెన్సీ పేరుతో
చంద్రుగొండ టు హైదరాబాద్
ఆర్టీసీ బస్సు రద్దు

2లో



## ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

8లో

పరిష్కారం దిశగా అడుగులు వేయండి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



## సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

3లో

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## విద్యుత్ స్తంభం పైనుంచి పడిన కార్మికుడు.. పరిస్థితి విషమం



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ ఉద్యోగులు తాము చేయాల్సిన పనిని కార్మికులకు అప్పజెప్పి తాము చోద్యం చూస్తుండటంతో కార్మికులు ప్రమాదాల బారినపడి ప్రాణాపాయ స్థితిలోకి నెట్టబడుతున్నారు. వివరాల్లోకి వెళితే చర్ల మండలం రాళ్లగూడెం గ్రామంలో విద్యుత్ లైన్ కు పాకిఉన్న పిచ్చి మొక్కల తీగలను తొలగించడానికి విద్యుత్ శాఖ సిబ్బంది సోమవారం రాళ్ళగూడెం గ్రామానికి చెందిన కార్మికుడు కోరం ప్రకాష్ ను విద్యుత్ స్తంభం ఎక్కించారు. ఆ స్తంభానికి గతంలో కేబుల్ నెట్వర్క్ వారు వైర్లు ఏర్పాటు చేసారు. ఆ వైర్లకు విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలియని ప్రకాష్ స్తంభం ఎక్కి షార్ట్ సర్క్యూట్ అవడంతో అక్కడినుండి కింద పడడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడిని చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడినుండి భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లుగా ప్రకాష్ బంధువులు తెలిపారు. కాగా జూనియర్ లైన్ మెన్ చేయవలసిన పనిని కార్మికుడితో చేపించి అతడి ప్రాణాన్ని ప్రమాదకర స్థితిలోకి నెట్టిన విద్యుత్ శాఖ అధికారులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సమయపాలన పాటించని ప్రభుత్వ వైద్యులు..

మొదటి పేజీ తరువాయి

అయితే సోమవారం మాత్రం ఉదయం 11 గంటలు వచ్చి 12 కాకముందే పట్టణంలోని ప్రైవేటు హాస్పిటల్స్ కు ప్రాక్టీస్కు వెళుతున్నారని పలువురు విద్యావంతులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీన్ని బట్టి చూస్తే విధుల నిర్వహణలో సిబ్బంది చిత్తశుద్ధి ఏమేరకు ఉందో అర్థం అవుతోంది.హాఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. డాక్టర్లు ఇంకా రావడంలేదని చిన్నపిల్లల రోగి తండ్రి అడిగినందుకు అదే ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్తే 12 అయినా వేచి చూడరా అని వైద్యశాల సూపర్ ఇండెంట్ సమాధానం ఇచ్చారని చిన్నపిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు సూపర్నెంట్ నిర్లక్ష్యం కారణంగా వైద్యశాలలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అసలు ఈ సూపరిండెంట్ వలన వైద్య సిబ్బంది తమ తమ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఈ సూపర్డెంట్ మాకొద్దని జిల్లా మంత్రివర్యులకు ఫిర్యాదు చేస్తామని మరి కొంతమంది రోగులు బాహాటంగానే చెబుతున్నారు అసలే సత్తుపల్లిలో సింగరేణి ప్రభావం వలన ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో జలుబు దగ్గు డెంగ్యూ మలేరియా వైరల్ ఫీవర్ పలురకాల వ్యాధులతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు సత్తుపల్లి పట్టణంలో ప్రభుత్వం వైద్య శాలలో వైద్యం అందని ద్రాక్ష లాగా ఏర్పడిందని సామాన్య పేదలు తమ బాధని వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సాధించి సత్తుపల్లి పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల లాంగ్ స్టాండింగ్ వైద్యులు వైద్యులను బదిలీ చేసి నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సమయ పాలన పాటించేలా చూడాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

## రెండు మండలాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి




బస్సును తిరిగి పునః ప్రారంభించాలని డిపో మేనేజర్ ను ఇరు మండలాల ప్రజలు కలిసి వేడుకున్న పట్టించుకోలేదు. ఇదే విషయాన్ని " సూర్య దినపత్రిక " లో కూడా ప్రత్యేక కథనం కూడా ప్రచురితమైంది. దీంతో ఇరు మండలాల ప్రజలు స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిపారు. వెంటనే జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ద్రోణవల్లి చలపతిరావు, నల్లమోతు రమణ, పర్సా వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి వెంకట్రామిరెడ్డి, సోమవారం ఖమ్మం లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లి ఇరు మండలాల ప్రజలు పడుతున్న ఇబ్బందుని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి రీజినల్ మేనేజర్ కు ఫోన్ ద్వారా ఆర్టీసీ బస్సు సర్వీసును పునః ప్రారంభించాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన ఆర్టీసీ అధికారులు సోమవారం కొత్తగూడెం మియాపూర్ వయా చంద్రుగొండ, ఎర్రగుంట, సర్వీస్ నెంబర్ 8929 పున ప్రారంభించారు. ఇరు మండలాల ప్రజలు పడుతున్న సమస్యను తెలుసుకున్న వెంటనే పరిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇను మండలాల ప్రజలతో పాటు ప్రయాణికులు, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మొదటి కార్తీక సోమవారం పూజలు

వైరాసూర్యమేజర్ న్యూస్: కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని సోమవారం రోజున పాత శివాలయంలో భక్తులు తాకిడి పెరిగింది దీంతో ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి . తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయంలో బారులు తీరారు బ్రహ్మశ్రీ వేదమూర్తులు కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో శివునికి అభిషేకం ఘనంగా నిర్వహించారు భక్తులకు కార్తీక సోమవారం విశిష్టతను వివరించారు కార్తీకమాసంలో సోమవారాలు పరమ పవిత్రమైనదని శివకేశవులకు చాలా ప్రీతికరమైన రోజులని మానవులందరూ భక్తిశ్రద్ధలతో ఉండాల్సిన రోజులని అలాంటి రోజుల్లో తొలి సోమవారం కావడంతో భక్తులు ఆలయాలు దర్శించి పూజలు నిర్వహిస్తారని అన్నారు కార్తీక మాసం మొదటి సోమవారం నాడు మహన్యాస పూర్వ రుద్రాభిషేక పూజలు నిర్వహించారు భక్తులు ఈ మాసంలో దీపాలు వెలిగించి దేవతామూర్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటే సర్వ పాపాలు పోతాయి భక్తుల ప్రగాఢ నమ్మకం భక్తులు ఉదయాన్నే



స్నానమాచరించి ఆలయం ముందు కార్తీకదీపం వెలిగించి దర్శనం చేసుకున్నారు సువర్చలా సమేత భక్తాంజనేయ స్వామి వారికి రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు స్వామి వారికి వెండి ఆభరణం చేయించి అర్చకులకు అందించారు భక్తులు శివుని దర్శించుకుని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు.

# సూది మందులు గుచ్చేస్తున్నారు బాబోయ్...

మొదటి పేజీ తరువాయి

ఈ కారణంగా ప్లేట్ లెట్లు తగ్గిపోయి రోగి ఆరోగ్యం విషమ పరిస్థితికి చేరగానే చేతులెత్తేసి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు లేదా భద్రాచలంలోని ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకు వెళ్ళమని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఈ కారణంగానే ఈ మధ్యకాలంలో మండలంలో మరణాలు సంభవించాయి. ఈ మధ్యలో సి కొత్తూరు గ్రామంలో ఒక మహిళ, రామాంజపురం గ్రామంలో ఒక యువకుడు, లక్ష్మీ కాలనీ గ్రామంలో ఇద్దరు సోదరులు జ్వరంతో మృతి చెందారు. వారికి ముందుగా స్థానికంగా ఉన్న ఆర్ఎంపీలే వైద్యం చేసినట్లుగా సమాచారం. ఆదివారం సి ఆర్ కాలనీ గ్రామానికి చెందిన యువతి జ్వరంతో మృతి చెందిన ఘటనకు ఆయిల్ బంక్ ఏరియాకు చెందిన ఒక ఆర్ఎంపి తన పరిధికి మించి వైద్యం చేయడమే కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు. వైద్యం వికటించి మృతి చెదితే రోగి కుటుంబ సభ్యులకు నయానో భయానో చెప్పి సెటిల్మెంట్లు చేసుకుంటూ పోలీస్ స్టేషన్ వరకు చేరకుండా చూసుకుంటున్నారనే ఆరోపణలు మండల వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి.

**పేరొకరిది వైద్యం మరొకరిది**

మండల కేంద్రంలోని కొందరు ఆర్ఎంపీలు మరొక అడుగు ముందుకేసి భద్రాచలంలో ప్రైవేటు ఆసుపత్రిలు నిర్వహిస్తున్న వైద్యుల పేరుతో బోర్డులను ఏర్పాటు చేసి వైద్యం మాత్రం వీరే చేస్తున్నారు. బోర్డుల్లో పేర్లు ఉన్న భద్రాచలం వైద్యులు సంవత్సరానికి ఒకటి రెండుసార్లు మాత్రమే సదరు క్లినిక్ లకు వస్తారని వారి పేరు చెప్పి వైద్యం చేసేది స్థానికంగా ఉండే ఆర్ఎంపీలేనని ప్రజలు అంటున్నారు. వచ్చీరాని వైద్యం చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడడంతో పాటు రక్తపరీక్షా కేంద్రాలకు కమీషన్ పద్దతిలో రోగులను పంపుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. తమ వద్దకు వచ్చే రోగుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసుకుని వైద్యాధికారులకు పంపవలసి ఉండగా ఏ ఒక్క ఆర్ఎంపీ కూడా రిజిస్టర్ నిర్వహించడం లేదని సమాచారం. దీనికి తోడు కొందరు ఆర్ఎంపీలు అత్యుత్సాహంతో తమ వద్దకు వచ్చే రోగులను ఇన్ పేషెంట్లుగా ఉంచి చికిత్స అందిస్తున్నారని దీనికి సాక్ష్యం వారి క్లినిక్ లలో ఏర్పాటు చేసిన బెడ్లు, రోగులకు పెట్టిన సెలైన్ బాటిల్సేనని స్థానిక ప్రజలు అంటున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే వర్షాకాలంలో ప్రభుత్వ వైద్యులు ముందుగానే ఆర్ఎంపీలతో సమావేశం నిర్వహించి పరిధిని దాటి వైద్యం చేయరాదని హెచ్చరికలు చేసినప్పటికీ ఇంజెక్షన్లు, సెలైన్ బాటిళు పెడితే వచ్చే ఆదాయం వదులుకోవడం ఇష్టం లేక హద్దులు దాటి వైద్యం చేస్తున్నారని, కొందరు ఆర్ఎంపీలు చిన్న చిన్న సర్జరీలు చేయడానికి కూడా వెనుకాడడం లేదని సమాచారం.

**చోద్యం చూస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ**

పరిధిని దాటి విచ్చలవిడిగా యాంటీబయాటిక్ ఇంజెక్షన్లు చేస్తూ రోగుల ప్రాణాలతో ఆడుకుంటున్న ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. మరణాలు సంభవిస్తే ముందుగా చికిత్స చేసింది ఎవరో తెలుసుకోకుండా రిజెండర్డతో సరిపెడుతున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారి స్పందించి హద్దులు దాటుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు వినూత్న కార్యాచరణ

**జంతువుల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అంటించిన పోలీసులు**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) రోడ్డు ప్రమాదాల నివారణకై జూలూరుపాడు పోలీసులు వినూత్న కార్యాచరణ చేపట్టారు.మండల కేంద్రంలో ప్రధాన జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా రోడ్లపై సంచరించే,ఆవులు,ఎద్దులు, గేదల కొమ్ములకు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రాసేన రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ బానోత్ రాణా ప్రతాప్ కలిసి రేడియం స్టికర్స్ ను అతికించారు.రాత్రి సమయంలో పనులు ముగించుకున్న రైతులు తమ గేదెలు,ఆవులు ఎద్దులును రోడ్లపై తోలుకురావడం లేదా వదిలేయడం వలన రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు పశువులు కనిపించక,అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చి ప్రమాదవశాత్తు ఢీ కొట్టడం వలన వాహనదారులు తీవ్రాయాల పాలవుతున్నారని,ఒక్కోసారి ప్రమాదంతో వాహనదారులు చనిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు.భారీ వాహనాలు ఢీ కొట్టడంతో పశువులు చనిపోవడంతో రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని తెలిపారు.కనుక రాత్రి వేళల్లో రోడ్డు మీద పశువులు వాహన దారులకు కనిపించే విధంగా జూలూరుపాడు మండల కేంద్రంలో పశువులకు రేడియం స్టిక్కర్స్



అతికించడం జరిగిందని అన్నారు.జూలూరుపాడులో ఆవులు, గేదెలు కలిగివున్న రైతులందరూ మీ పశువులకు రేడియమ్ తో కూడిన పెయింట్ గాని స్టిక్కర్స్ అతికించుకోవాలని సూచించారు.తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు.రాత్రి వేళల్లో పశువులను రోడ్డు పైకి వదలవద్దని,పశువుల వల్ల వాహన దారులకు రోడ్డు ప్రమాదం సంభవిస్తే పశువుల యజమానిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడతాయని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి,ఎస్సై రాణా ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దయానంద్,సిబ్బంది పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రానికి కార్తీక శోభ..





భక్తులతో కిక్కిరిసిన శైవ క్షేత్రం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో హరిహర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఉప దేవాలయంగా ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని కార్తీక్ శోభ వెలువెరిసింది. ఈ సందర్భంగా భక్తులతో ఆలయం కిక్కిరిసింది. భక్తులు తెల్లవారుజాము నుండే పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో సిబ్బంది అన్ని ఏర్పాటు చేశారు. స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, గోత్రనామచనలు, ధూప సేవ, నాగ హారతి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని హెచ్సీఎస్ కంపెనీ వారు ఏర్పాటు చేశారు. కార్తీక మాసంలో శైవ క్షేత్రంలో అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తే పుణ్యం ఫలం దక్కుతుందని విశ్వాసంతో భక్తులు వేలాదిమంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పుష్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్న ప్రసాద వితరణ, చండీ హెూమం, స్వామి వారి కళ్యాణం జరుపబడుతుందని, ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ముందుగా వారి వివరాలను నమోదు కొరకు 9959108107ను సంప్రదించాలన్నారు. .

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఆవునూరి మధు

**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)-** ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని నారాయణపేటలోక లిసి న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు సమస్యల తో కూడినవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవునూరి మధు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళ్లను రోళ్లపాడు రిజర్వాయర్ లోకి మళ్ళించి భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతాలకు సాగునీరు అందించాలని, ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింపచేసి నూతన రుణాలు ఇవ్వాలని, పోడు సాగుదారులందరికీ పట్టాలివ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించామని తెలిపారు. ఈ ప్రజా సమస్యలతో పాటు



ఆదివాసి ముద్దుబిడ్డ సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అమరుడు కామ్రేడ్ పూనెం లింగన్న స్మారక స్థూపాన్ని గుండాల మండలం రోళ్లగడ్డలో నిర్మించాలని లింగన్న అభిమానులు,ప్రజలు మొదలుపెట్టారని కానీ పోలీసులు స్థూప నిర్మాణానికి అనుమతులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని మంత్రి చొరవ తీసుకొని లింగన్న స్థూపం నిర్మాణానికి అనుమతిని ఇప్పించాలని కోరారు. ఈ సమస్యలపై స్పందించిన మంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో ముందుంటుందని పై సమస్యలన్నీ పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని అయన తెలిపారు.

# మండలంలో సేవాలాల్ సేన కార్యాలయం ప్రారంభం



## గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలి

## జీవో 3 ని చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** సేవాలాల్ సేన జూలూరుపాడు మండల కార్యాలయాన్ని సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,టిఎస్టిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఆదివారం ప్రారంభించారు.మండల కేంద్రంలో సేవాలాల్ సేన కార్యాలయాన్ని సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథులుగా హాజరైన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు,సెంట్రల్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్చంద్ నాయక్,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,టీఎస్ టిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల నుండి జరిగే రగ్ జోళ్ యాత్రకు మండలంలోని తండాల నుంచి భారీ ఎత్తున తండా ప్రజలు తరలిరావాలని,టేకులపల్లి మండలంలోని సేవాఘడ్ సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ టెంపుల్ నుండి యాత్ర ప్రారంభం అవుతున్నదని తెలిపారు.యాత్రలో అనేక సమస్యలపై ఆయా జిల్లాల్లోని మేధావి వర్గాలతో చర్చ జరపడం జరుగుతుందన్నారు.రగ్ జోళ్ యాత్ర తర్వాత తెలంగాణ రాష్ట్రంలో యాత్ర 9 జిల్లాలలో మొదటి విడతగా జరుగుతుందని, తొమ్మిది జిల్లాల తండాలలోని లంబాడి జాతి బిడ్డలు ఈ యాత్రను జయప్రదం చేయాలని కోరారు.అనంతరం సేవాలాల్ సేన జిల్లా,అనుబంధ కమిటీ నాయకులను,మండల కమిటీ నాయకులను పదవులతో నియమించి,నియామక పత్రాలను అందచేసారు.సేవాలాల్ సేన జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ నాయక్,సేవాలాల్ సేన మండల ప్రధాన కార్యదర్శిగా ధరావత్ బాలాజీ నాయక్,ఉపాధ్యక్షులుగా భూక్య మోహన్ నాయక్,యువసేన మండల అధ్యక్షులు లకావత్ వీరన్న నాయక్,ధర్మ జాగరణ సేన మండల అధ్యక్షులుగా వాంకుడోత్ బాలు నాయక్,మండల ప్రధాన కార్యదర్శిగా ధరమ్ సోత్ లచ్చు నాయక్,మహిళ మండల అధ్యక్షురాలుగా బానొత్ సక్కుబాయి,ప్రధాన కార్యదర్శిగా భుక్య శారద, రైతు సేన మండల అధ్యక్షులుగా శ్రీనివాస్ నాయక్,ధర్మజాగరణ సేన జిల్లా ఉప అధ్యక్షులుగా బానోతు చందు నాయక్,ను నియమించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్,రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ చౌహాన్,జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్,జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్,ప్రచార కార్యదర్శి లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు, :** మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గం పాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలోనే పత్తిని ఎక్కువగా పండించే మండలం మన బూర్గంపాడు మండలమని ఆయన అన్నారు.ఎక్కువ దిగుబడి కూడా బూ ర్గం పాడు మండలంలోనే సేకరిస్తున్నారని, సీసీ ఐ కేంద్రాన్ని మీ అందరి సమక్షంలో ప్రారంభించు కోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.రైతులకు 2024-25 సంవత్సరా నికి సంబంధించి ప్రకటించిన మద్దతు ధర క్విం టాకు రూ. 7581 కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు.ఆ మద్దతు ధర పొందాలంటే సిసిఐ కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.అదేవిధంగా రైతులను ఎవరిని కూడా ఇబ్బంది పెట్టకుండా రైతును సంతోషంగా పండించినటువంటి పత్తిని సిసిఐ కేంద్రం వారు ఒప్పుకునే విధంగా వేసు లుపాటు ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరా వు, ఏ డి ఏ తాతారావు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పీసీసీ సభ్యులు తాళ్లూరి చక్ర వర్తి,మైనార్టీ జిల్లా చైర్మన్ మొహ్మద్ ఖాన్, కాంగ్రె స్ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ, బెల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ రామా రావు, కణితి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసమై చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీని గిరిజన మత్స్యకార సొసైటీ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని చర్ల తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి పథకం ద్వారా నూరు శాతం సబ్సిడీ పై చేప పిల్లల పంపిణి కార్యక్రమం సోమవారం చర్ల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు, మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలను అందించడం వల్ల వారు చేప పిల్లలను బయటి మార్కెట్లో కొనుగోలు చేసే అవసరం ఉండదన్నారు. ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని గిరిజన మత్స్యకారులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒక మత్స్యకార సొసైటితో పాటు 26 గ్రామ పంచాయతీల కార్యదర్శులకు చేపపిల్లలను అందచేసారు. మండలంలోని 54 చెరువులలో వేసేందుకు గాను 5 లక్షల 250 చేపపిల్లలను పంపిణీ చేసారు. బొచ్చె, రవ్వ, బంగారు తీగ జాతులకు చెందిన చేపపిల్లలను గ్రామాలలో గల చెరువుల్లో వదులుతామని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపివో వలీ హజ్రత్, మత్స్యశాఖ సిబ్బంది కోటేశ్వరరావు, బార్గవ్ సాయి, కృష్ణ, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే ప్రకడ్బందీగా జరగాలి

## జిల్లా జడ్పీ సీఈఓ చంద్రశేఖర రావు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా అధికారులు నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ సీఈవో చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి సర్వే పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పాల్గొని సర్వే నిర్వహణ విధివిధానాలను వివరించారు. సర్వే అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షేక్ షాబ్నా, ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వరరావు, చల్లా భాస్కరరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 5, నవంబర్ 2024

## ప్రధానమంత్రి సూర్య ఘర్,ముక్తి బిజిలి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**రమేష్ నివాసంలో ప్రారంభించిన రాష్ట్ర,జిల్లా నేతలు**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ నివాసంపై గృహ విద్యుత్ కొరకు ప్రధానమంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన పథకం ద్వారా మంజూరైనా సోలార్ ప్లాంట్ ను బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు సోమవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.సత్యనారాయణ,తాండ్ర వినోద్ రావు సోలార్ ప్లాంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ముక్తి ఘర్ బిజిలి సోలార్ విద్యుత్తును ఉపయోగించడం వల్ల పర్యావరణంలో కార్బన్డయాక్సైడ్ శాతం తగ్గుతుందని అన్నారు.భవిష్యత్ లో బొగ్గు ఉత్పత్తులు తగ్గుతున్నాయని,ఇళ్లపై సోలార్ ప్యానల్ లను అమర్చి ప్రకృతి ద్వారా సహజంగా సూర్య రష్మి నుంచి విద్యుత్ ఉత్పత్తి అవుతుందని కనుక ప్రధానమంత్రి మోడీ సోలార్ విద్యుత్ ప్లాంట్ అమర్చులనే వారికి 78 వేల రూపాయలు సబ్సిడీ అందిస్తుందన్నారు.కావున ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్ విద్యుత్తుకు ప్రాధాన్యత పెరిగినదని,ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యామ్ రాథోడ్,వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు,చంద్రశేఖర్ బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యపానం నిషేధించిన అనంతోగు గ్రామస్తులు

**మా గ్రామాలలో మద్యం విక్రయిస్తే సహించేది లేదు.**

**మాజీ ఎంపీపీ మంజు భార్గవి.**





**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** మద్యపానంతో విసుకు చెందిన మహిళలు తమ ఆగ్రహాన్ని వెల్ల కక్కుతూ నడుం బిగించిన అనంతోగు మహిళలు ఆవేదన వర్ణనాతీతం ఉంది. తమ గ్రామంలో ఎవరైనా పురుషులు గాని మహిళలు మద్యపానం అమ్మిన మత్తు పదార్థాలు సరఫరా చేసిన త్రీవ పరిణామాలు ఉంటాయని గ్రామస్తులు మూకుముడిగా తీర్మానం చేశారు. ఈ తీర్మానానికి గ్రామంలో మహిళలంతా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తు కాలంలో మద్యపానం, మత్తు పదార్థాల త్రీవత యువకులు, విద్యార్థులపై పడే ప్రమాదం ఉండడంతో మహిళలు అంతా ఒక నిర్ణయం తీసుకుని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ తీర్మానాన్ని ఎవరైనా ఉల్లంఘించిన మద్దతు తెలిపిన వ్యక్తులపై గ్రామ కమిటీ తీసుకునే నిర్ణయంకు లోబడి ఉండాలని ఓ ప్రకటనలో హెచ్చరికలు గ్రామస్తులు జారీ చేశారు. దీనికి గ్రామస్తులంతా ఏకగ్రీవంతో అంగీకారం కుదిరింది.అనంతోగు గ్రామ మహిళలు తీసుకునే నిర్ణయంపై ఇతర మండలాలు మహిళా సంఘాలు మద్దతు ప్రకటించడం వీరు తీసుకునే నిర్ణయానికి ఆజ్యం పోసింది. ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూద్దాం.

## ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఉద్యమకారులకు ఇవ్వాలి

**ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తానని మాట ఇచ్చిందని. ఆ మాటను ఇప్పుడు నిలబెట్టుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) నాయకులు కోరారు. సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో చంద్రుగొండ రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఉద్యమకారులు నిరసన వ్యక్తం చేసి రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ ఎస్ కే అక్బర్ బాబాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే త్వరలో ఇవ్వబోయే ఇందిరమ్మ ఇళ్ళ కాలిని లు ఇంటి స్థలం, ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత కింద ఇవ్వాలన్నారు. అలాగే ప్రతి ఉద్యమకారుడికి పించన్, స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చే విధంగానే తెలంగాణ ఉద్యమకారులకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు గాదె లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె జాఫర్, సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్.కె ఉమర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, వరికూటి వెంకట్రావు, సహాయక కార్యదర్శి ఎండి జాకీర్, కార్యవర్గ సభ్యులు రామిశెట్టి సైదయ్య, బి శ్రావణ్ కుమార్, దుంప అర్జున్, ఎల్ రమేష్, బి బద్రు, ఎల్ చిన్న, జి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపనకు విద్యార్థి, యువకులు పోరాడాలి





**జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,నీలం రామచంద్రయ్యల స్మారక సభలో వక్తల పిలుపు**

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** సమ సమాజ నిర్మాణం కొరకు ప్రగతిశీల విద్యార్థి యువకులు పోరాడాలని సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,రాష్ట్ర నాయకులు జడ సీతారామయ్య,జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భోనగిరి మధు,రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. మస్తాన్,పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ పిలుపునిచ్చారు. విద్యార్థి అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఇల్లందులో అయితా ఫంక్షన్ హాల్లో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరప రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన పి డి ఎస్ యు నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,విప్లవ ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్య ల స్మారక సభలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాణంలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ కీలకపాత్ర పోషించారని అన్నారు.1972 ఏప్రిల్ 14న ఉస్మానియా క్యాంపస్లో జార్జిరెడ్డిని ఏబీవీపీ,ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు హత్య చేశారని అన్నారు.జార్జి ఆశయాల స్ఫూర్తితో బలమైన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి పునాది వేసిన జంపాల ప్రసాద్ను విప్లవోపాధ్యాయుడు ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్యను నాటి వెంగళరావు ప్రభుత్వం1975 నవంబర్ 5న ఇల్లెందు దగ్గర చీకటి గండ్లడవిలో చెట్లకు కొట్టేసి కాల్చి చంపారని అన్నారు.అమరవీరుల త్యాగాన్ని స్మరించుకోవడం అంటే తాము సాధించ తలపెట్టిన ఆశయాలు, ఆదర్శాలకు మరోసారి మనం పునరాంకితం కావడమేనని అన్నారు.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను,ఫీజు రీఎంబర్స్మెంట్లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.విద్యా కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని, శాస్త్రీయ విద్య సాధన,సమసమాజ స్థాపనకై నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సభ ప్రారంభంలో రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు సంతాపం తెలిపారు.సభానంతరం మండల పరిధిలోని బొజ్జాయిగూడెం సమీపంలో చీకటి గండ్లడవిలో ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశంలో అమరులు కామ్రేడ్ జే సి ఎస్ ప్రసాదు,నీలం రామచంద్రయ్య ల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా పి డి ఎస్ యు బిగి పిడికిలి జెండాను అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న ఆవిష్కరించారు.ముందుగా ఇల్లందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి భారీ ప్రదర్శనగా గోవింద్ సెంటర్,కొత్త బస్టాండ్, బుగ్గవాగు బ్రిడ్జి మీదుగా పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎం. రాజేంద్రప్రసాద్,ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుసారంగపాణి,పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం ప్రణయ్ కుమార్, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతా నరసింహారావు,పర్షిక రవి,పివైఎల్ రాష్ట్ర నాయకులు వాంకుడో త్ మోతీలాల్,పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్,గొర్రెపాటి రమేష్,పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు క్రాంతి,పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పి.లక్ష్మక్క,వై.జానకి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్కే. సుభాన్,అరుణోదయ జిల్లా కార్యదర్శి ఎనగంటి చిరంజీవి, ఖమ్మం జిల్లా నాయకులు శ్రీకాంత్,పి డి ఎస్ యు పూర్వ రాష్ట్ర నాయకులు తుపాకుల సీతారామరాజు,పి వై ఎల్ జిల్లా నాయకులు ముసలి సతీష్,రావూరి ఉపేందర్ రావు,పి డి ఎస్ యు నాయకులు గాంధీ,రవి వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పగడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే





**జడ్పీ సీఈవో చంద్రశేఖర్**

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల ఆరోవ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు పగడ్బందీగా చేయాలని జెడ్పి సీఈఓ అశ్వరావుపేట నియోజకవర్గం సమగ్ర కుటుంబ సర్వే నోడల్ అధికారి చంద్రశేఖర్ ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో 58 గ్రామాలు ఉన్నాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే ను చేయాలని ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సర్వే చేయాలన్నారు. ఈనెల 6, 7, 8, తేదీల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబాల నిర్ధారణ చేపడతామని. ఆ తర్వాతనే కుటుంబాల సర్వే చేపడతామన్నారు. రోజుకు 10 ఇండ్లను మాత్రమే సర్వే చేస్తారని మొత్తం మూడు వారాల్లో సర్వే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. సర్వేకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, సహకరించాలన్నారు. అనంతరం ఎంపీడీవో సమావేశం మందిరంలో సర్వేలో పాల్గొంటున్న మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సర్వే విధానాన్ని వివరించారు. సర్వేలో ఎలాంటి తప్పులు తడకాలు లేకుండా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేకి అధికారులు ఇంటికి వచ్చే సమయంలో గ్రామస్తులకు తెలిసే విధంగా గ్రామంలో టంకా వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ ఎల్ ప్రసన్న, మండల పంచాయతీ అధికారి ఖాన్ , మండల వ్యవసాయ శాఖ అధికారి చటర్జీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటకృష్ణ, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు వికలాంగుల కోటా కింద 5 శాతం కేటాయించాలి

**జీవిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మూడు బాలాజీ నాయక్**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న ఇందిరమ్మ ఇల్లు కేటాయింపుల్లో వికలాంగుల కోటా కింద ఐదు శాతం ఇళ్లు కేటాయించాలని గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడు బాలాజీ నాయక్ అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో వికలాంగులతో కలిసి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రుగొండ మండలంలో అధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయని. అలాంటి గిరిజనులకు ఇండ్లు లేక అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే ఎంతో మంది వికలాంగులకు కూడా లేక కట్టుకునే స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారిచే కేటాయించాలని. అలాగే వికలాంగులకు ఐదు శాతం కోటా అమలు చేయాలని కోరారు.

# కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్.....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్రంలోని కార్మికులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఐఎన్టీయూసీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రంలోని కార్మికుల అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను అమల్లోకి తీసుకు వచ్చిందని తెలియజేశారు. పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ లో ఎగుమతులు, దిగుమతుల స్టాక్ పాయింట్ ఏర్పడనున్న నేపథ్యంలో స్థానికులకు అవకాశం కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. మండలంలోని హమాలి కార్మికులకు న్యాయం జరిగేలా జిల్లా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పనిచేసే హమాలీ కార్మికులు మాత్రమే కల్పించే దుకు మండల కాంగ్రెస్ నాయకులు ఐఎన్టీయూసీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఐక్యతతో పనిచేసి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. వివిధ కార్మిక సంఘాల నుండి 400 మంది కార్మికులు ఐఎన్టీయూసీ లో చేరడం ఆనందంగా ఉందన్నారు. అంతకు ముందు మండల కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులతో కలిసి పువ్వాళ దుర్గాప్రసాద్ ఐ ఎన్ టి యు సి జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ పందిళ్ళపల్లి హమాలి యూనియన్ మేస్త్రి మిరియాల నరసింహారావు డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళను సభ్యులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు, ఐ ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షులు తిరుపతి గోవిందరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం మండల కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, కొప్పుల్ గోవిందరావు, బందెల నాగార్జున, కన్నెబోయిన గోపి, మడుపల్లి భాస్కర్, పాలకుర్తి నాగేశ్వరావు, మద్దినేని రమేష్ వంగూరి రమేష్ తూము కోటేశ్వరరావు గాదె రామారావు పోతురాజు శ్రీను, నెల్లూరు కోటి, కూరపాటి రాము తూము అంజయ్య, ఉసికెల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి ప్రభుత్వ బోనస్ చెల్లించాలి..సిపిఎం డిమాండ్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్04)మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో రైతులు పండిస్తున్న అన్ని రకాల వరి ధాన్యంకి బోనస్ చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.మెమోరాన్ని సమర్పిస్తూ ఆయన మాట్లాడుతూ..రైతులు పండిస్తున్న సన్న వడ్లకే పరిమితం కాకుండా అన్ని రకాల వరి ధాన్యానికి ప్రభుత్వ బోనస్ చెల్లించాలని కొనుగోలు కేంద్రాలు ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని కాటా అయిన ఐదు రోజులకు రైతుల ఖాతాలలో నగదు జమ చేయాలని రైతు పాత బ్యాంకు అప్పు బకాయిల కింద బ్యాంకర్లు రైతు రూపాయిలను జమ చేసుకోకుండా చూడాలని తదితర డిమాండ్ల ఆయన ప్రజావాణి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండ బోయిన నాగేశ్వరరావు వజ్జా రామారావు తలారి దేవ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగురాలు అనారోగ్యంతో మృతి.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక సత్తుపల్లి పట్టణంలోని జే.వి. యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో కాంట్రాక్ట్ పెట్రోలింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నటువంటి కమల గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆస్పత్రి లో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం తుది శ్వాస విడి చారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆమె మృతికి సంతాపం తెలిపిన సత్తుపల్లి సింగరేణి అధికారులు , కాంట్రాక్ట్ ఉద్యోగులు , సింగరేణి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నాయకులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు

**-డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
వేంసూరు మండల పరిధిలోని కుంచపర్తి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కేజీ మల్లెల వారి ఆధ్వర్యంలో సన్న రకం వరి మరియు దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రం ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించినరు.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రైతు పండించిన సన్న రకం వరి ధాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నట్లు రైతులు కు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఏ ఎమ్ సీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసార చంద్రశేఖర్ రెడ్డి,సొసైటీ అధికారులు, ఏ ఓ , ఏ పి ఎమ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నావంతు సహాయ సహకారాలు అందిస్తానని ముస్లిం సోదరులకు మంత్రి తుమ్మల హామీ

**- జమే మస్జిద్ సదర్ నాయబ్ రసూల్, సెక్రెటరీ కమల్ పాషా ను సన్మానించిన మంత్రి తుమ్మల**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో సత్తుపల్లి జామే మసీద్ కు నూతనంగా ఎన్నికైన సదర్ నాయబ్ రసూల్ , సెక్రెటరీ కమల్ పాషా ను నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మంత్రి తుమ్మల శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించినారు. తుమ్మల మాట్లాడుతూ సత్తుపల్లి లో ఉన్న మసీదుల అభివృద్ధికి తన వంతు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తానని ముస్లిం సోదరులకు మంత్రి తుమ్మల హామీ ఇచ్చినారు.

# సమగ్రాభివృద్ధే 'భట్టి' లక్ష్యం

**-బోనకల్లు నుండి వంగవీడు మీదగా మధిరకు రోడ్డు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం**

**-డబుల్ రోడ్ నిర్మాణం కోసం కంపచెట్ల తొలగింపు**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
సమగ్రాభివృద్ధే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లక్ష్యమని టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావులు తెలిపారు. త్వరలో బోనకల్ నుండి వంగవీడు మీదగా మధిర చేపట్టబోయే డబుల్ రోడ్డు విస్తరణ నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్ల వెంట ఇరువైపులా ఉన్న కంపచెట్ల తొలగింపు కార్యక్రమాన్ని బోనకల్ లో సోమవారం వారు ప్రారంభించారు.

ప్రజల సౌకర్యార్థం రోడ్ల నిర్మాణం చేపట్టడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని గ్రామాల్లోని రహదారులన్నీ మధిరకు కలిసే విధంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మల్లు భట్టి విక్రమార్క రానున్న రోజుల్లో మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దు తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వెంకటేశ్వర్లు, బోనకల్ శివాలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, చిరునోముల మాజీ సర్పంచ్ మల్లారపు రవి, గాలి రాము తదితరులు పాల్గొన్నారు.

# బిసి కమీషన్ నిర్వహించనున్న బహిరంగ విచారణ వాయిదా...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నేడు (మంగళవారం) ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం యొక్క స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణ్ణమైన, అనుభవ పూర్వక విచారణను నిర్వహించడానికి తెలంగాణ బిసి కమీషన్ నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాల బహిరంగ విచారణ అనివార్య పరిస్థితుల కారణంగా ప్రభుత్వం వాయిదా వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అట్టి విషయాన్ని తెలుపబడునని, ఉమ్మడి జిల్లాలోని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పంట నష్ట సాయం అందిన రైతుల వివరాలను వెల్లడించాలి

**-ప్రజావాణిలో అధికారులకు వినతి**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**
పంట నష్టసాయం పరిహారం పొందిన రైతుల వివరాలను వెల్లడించాలని తెలంగాణ రాష్ట్ర సంఘం (ఏఐకెఎస్) మండల అధ్యక్షులు ఏలూరి పూర్ణచంద్రరావు ప్రజావాణిలో అధికారులను సోమవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారసాయం అందించదన్నారు. ఏఓ, ఏఈఓలు సమగ్ర పంట నష్ట సర్వేలో వ్యవసాయ భూమి లేనివారిని, వరి పంట సాగు చేయని వారిని, 10 కుంటల భూమిని ఎకరం భూమిగా చూపి ఎంపిక చేసి పంట నష్ట సాయం అందించదన్నారు. వ్యవసాయ కార్యాలయం వద్ద పలు సార్లు ధర్నా చేశామని, కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపామని అన్నారు. అయినప్పటికీ నష్ట పరిహారసాయం పొందిన రైతుల వివరాలను వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజావాణి అధికారులు స్పందించి వ్యవసాయ అధికారుల నుంచి పంట నష్ట సాయం పొందిన వివరాలను వెల్లడించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, రైతు సంఘం మండల నాయకులు కొంగర కృష్ణయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు భరోసా

-సన్న రకం వరి ధాన్యానికి రూ.500 బోనస్.

-ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

- ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రైతులకు సంక్షేమ పథ కాలు ఖచ్చితంగా అమల వుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతాయని ప్రభుత్వంలోని రైతులకు భరోసా కల్పిస్తుందని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం పెనుబల్లి మండలంలోని పెనుబల్లి, వి.ఎం బంజర్, బయ్యన్నగూడెం, తుమ్మలపల్లి గ్రామాలలో – సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు, రుణమాఫీ అమలు అవుతున్నాయని ఆమె అన్నారు. సన్న రకం వరి క్వింటాకు రూ.500 బోనస్ ను రైతులకు కాంగ్రెస్ ప్రభు త్వం అందిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు త్వరలో చెపట్టటం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ, తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీఓ అన్నపూర్ణ, ఎస్సై కె. వెంకటేష్, ఎ ఓ ప్రసాద్ రాజు, ఏ ఈ ఓ పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతు సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు పంట రుణాలు పంపిణీ......

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి....

సొసైటీ చైర్మన్,-కొండపల్లి శేఖర్ రెడ్డి......



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

చింతకాని సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ రైతు సోదరులకు సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి చేత పంట రుణాలు పంపిణీ చేయడం జరిగింది. మొత్తం 59.22 లక్షల రూపాయల మొత్తాన్ని రైతు సోదరులకు అందజేయడం జరిగింది. రుణాలు పొందిన రైతులు సొసైటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు కావలసిన ఎరువులు వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులో ఎలాంటి లోటు లేకుండ సొసైటీ నిల్వలు ఏర్పాటు చేయడం జరిగిందని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశంతో చింతకాని సొసైటీ ఆధ్వర్యంలో చింతకాని మరియు నాగిలిగొండ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంజరిగింది. వరి ధాన్యం దొడ్డు రకాలు ఒక క్వింటాకు రూ. 2320 /–, మరియు సన్న రకం ధాన్యం ఒక క్వింటాకు రాష్ట్ర ప్రభుత్వం వారి బోనస్ తో కలిపి రూ.2820/– చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు తాము పండించిన వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి సరియైన ధర పొందవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు మాదిని రవి పాలకవర్గ సభ్యులు జల్లి కుమారి ఇలారపు బాబు సొసైటీ సీఈవో మారగని శ్రీనివాసరావు పెద్దలు వేముల నరసయ్య సంఘ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో ఇంటింటి సర్వే... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ఇంటింటి సర్వేలో ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వవద్దు.. జిల్లా కలెక్టర్

-ఇంటింటి సర్వే నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో)

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాప్రణాళికతో, ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబం ధించి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 633304 కుటుంబాలున్నట్లు అంచనా ఉందన్నారు. ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక చేశామ న్నారు. 3654 ఇబి లుగా చేపట్టి, 3719 ఎన్యుమరేటర్లను, 314 మంది సూపర్వైజర్ల, 5 గురు నియోజకవర్గ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల నుండి గెజిటెడ్ అధికారులను సూపరె ్వజర్లుగా, వివిధ శాఖల సిబ్బందిని ఎన్యుమరేటర్లుగా నియమి ంచామన ్నారు. ఖమ్మం కు డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, పాలేరుకు అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, వైరా కు డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సత్తుపల్లి కి కల్లూరు ఆర్డీవో రాజేందర్, మధిర నియోజకవర్గ బాధ్యులుగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు లను నియయించినట్లు ఆయన అన్నారు.ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ కి ఒక సర్వేయర్ ఉండాలన్నారు. సర్వేలో 75 ప్రశ్నలు ఉన్నట్లు, ఒక ఇంటి సర్వేకు 30 నిమిషాల సమ యం, రోజుకు ఒక సర్వేయర్ 10 ఇండ్ల సర్వే చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 6,7,8 తేదీల్లో ఇండ్ల లిస్టింగ్ పూర్తి చేయాలని ఆయన తెలి పారు. ఒక్కో సర్వేయర్ కు 150 ఇండ్లు కేటాయించా మన్నారు. రోజు వారి లక్ష్యం పెట్టుకొని, 15 రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలని, వీరిని మండల స్టాటిస్టిక్ అధికారులు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఏ దశలో పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు ఎప్పటికప్పుడు సూపర్ చెక్ చేపడుతూ, పర్యవేక్షణ చేస్తూ, వారికి కేటాయించిన విధులు సమర్థ వంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ....

–రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

–4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేత

–రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యం

–ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం (సూర్య బ్యూరో):

అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో పర్యటించి ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, గడిచిన 10 సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదవాడికి ఇళ్ల అంశం ఎన్నికల సమయంలో మాత్రమే ఊహాజనిత చిత్రాలు మీడియాలో చూపిస్తూ కాలం గడిపిందని, మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని ప్రజలు ప్రజా ప్రభుత్వం ఎన్నుకొని 11 నెలలు కావస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ పది జిల్లాల పరిధిలో 19 లక్షల 56 వేల ఇళ్లను వైఎస్ఆర్ చేతుల మీదుగా పేదలకు కట్టి ఇవ్వడం జరిగిందని, అదే విధంగా నేడు పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి గ్రామంలో బహు పేదవారికి గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తామని, 400 చదరపు అడుగులతో ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని నాలుగు దశలలో పునాది వేసినప్పుడు లక్ష రూపాయలు , లెంటల్ లెవెల్ లో లక్షా 25 వేల రూపాయలు, స్లాబ్ దగ్గర ఒక లక్షా 75 వేలు, గృహప్రవేశం సమయానికి మరో లక్ష రూపాయలు లబ్ధిదారులకు నేరుగా అందించడం



జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల ఉంటుందని, నవంబర్ నెలాఖరు నాటికి అర్హుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. నవంబర్ 20 తరువాత గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని, అదే విధంగా గతంలో ప్రారంభించి పూర్తి కాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కరెంటు, త్రాగునీరు, వంటి మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులకు కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, డిఇ మాధవి దేవి, ఏఇ కుమారస్వామి, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలతో దాడులతో బెబేలెత్తుతున్న గొర్రెల కాపర్లు..

**–కుక్కల దాడిలో 10 గొర్రెల పిల్లల మృతి**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్4) మండల కేంద్రంలోని కుక్కల దాడులతో కాపర్లు బెబేలెత్తుతు న్నారు. వారం రోజులలో మూడు సార్లు గొర్రెల దొడ్లపై దాడులు చేసి గొర్రెల ప్రాణాలు తీస్తున్నాయి. సోమవారం రాబో త్ రమేష్ కు చెందిన గొర్రెల దొడ్డిలోకి చొరబడిన కుక్కలు దొడ్డిలో ఉన్న 10 గొర్రె పిల్లలను చంపివేసాయి. శనివారం రాత్రి జరిగిన యర్నాగి సతీష్‌కు చెందిన 8 గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందాయి. 10 రోజుల క్రితం జంగా మధుకు చెందిన 21 శాల్తీలు కుక్కలు చంపివేశాయి. కుక్కల దాడులతో గొర్రెల కాపరులు ఆందోళ చెందుతున్నారు. తమ శాల్తీలకు కుక్కల రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూన్నారు. వరసగా కుక్కలు దాడులు చేస్తున్న అధికారులు పట్టించ ుకోవటం లేదని ఆరోపిస్తున్నారు. చనిపోయిన జీవాలకు పరిహారం అందించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## సింగరేణి(కారేపల్లి)లో పురాతన శివాలయంలో కార్తీకమాస పూజలు...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్4) మండల కేంద్రంలోని సోమ వారం పురాతన శివాలయంలో కార్తీకమా సం మొదటి సోమ వారం సందర్భ ంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగ సాయి శర్మ ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తుల రాకతో ఆలయం కళకళలా డింది. అనంతరం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం మొదటి సోమఎారం కావ డంతో భక్తులు అధికంగా తరలివచ్చారు. భక్తులకు అర్చకులు నాగ సాయి శర్మ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## మండల ప్రజావాణికి అధికారుల డుమ్మా...

**– రెండు పర్యాయాలు ఈజీఎస్ ఏపీవో గైర్హాజరు**

**– ప్రజావాణి పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి**




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్ర మానికి కొందరు అధికారులు డుమ్మా కొడుతున్నారు. ప్రజావాణి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బోనకల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతు వేదికలో జరిగే మండల ప్రజావాణి కార్యక్రమానికి కొందరు మండల అధికారులు విధిగా గైర్హాజరు హాజం వుతున్నారు. గత రెండు పర్యాయాలుగా మండల ప్రత్యేక అధికారితో పాటు హార్టికల్చర్ ,ఫిషరీస్, స్థానికంగా ఉండే ఎన్ఆర్ ఈజీఎస్ అధికారులు విధిగా గైరాజ రవుతున్నారు. ప్రజావాణి అది ారికిక కార్యక్రమం తమ కార్యా లయం పక్కనే జరుగుతున్నప్పటికీ ఎన్ .ఆర్.ఇ.జి.ఎస్ అధికారి గత రెండు వారాలుగా గైర్హాజరవు తున్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ డిఈఈ సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి సుమారు 12 గంటల సమయంలో వచ్చి ప్రజావాణి రిజిస్టర్ లో సంతకం చేసి వెంటనే వెళ్లిపోయారు. కొందరు అధికారులు ప్రతివారం ఇదే తంతు కొనసాగి స్తున్నారు. సంబంధిత సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జిదారులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే మండల ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు కరువైతే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయనే వాదనలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమానికి నిబం ధనల ప్రకారం ప్రతి శాఖ అధికారి హాజరయ్యే ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# చెల్లెమ్మ టీ స్టాల్ మంచిగా నడుస్తుందా...

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**–మహిళలు వ్యాపార రంగంలో రాణించి మహిళా శక్తి బ్రాండ్ గా నిలవాలి... జిల్లా కలెక్టర్**

**–అతివలకు ఇందిర మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది.. జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మహిళలు ఆసక్తి ఉన్న రంగంలో అర్థికంగా రాణించాలని, ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ నిర్వాహకురాలను చెల్లెమ్మ చాయ్ సెంటర్ మంచిగా నడుస్తుందా, వ్యాపారం అనుకూలంగా ఉందా అని అప్యాయంగా అడిగారు. కలెక్టరేట్ బస్ స్టాప్ లోనే టీ స్టాల్ ఉందిగదా గిరాకి వస్తుందా అని ఆరాతీసారు. చెల్లెమ్మ టీ పెట్టమ్మ అంటూ కలెక్టర్ చాయ్ ని సేవించారు. ఇంకా ఏఎైనా సమస్యలు ఉన్నాయా, వ్యాపార అభివృద్ధికి సౌకర్యాలు కల్పించే అవ సరం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి పథకం కుటుంబానికి ఆర్థిక ప్రగతి నిస్తుందని, మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. చేయూత ఇచ్చే భాద్యత మాది.. మీ తలరాతలు మార్చుకునే శక్తి మీదని కలెక్టర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యమని, ఇందుకోసం స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నమని తెలిపారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా అతివలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను కల్పిస్తున్నామని, గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్టి చేకూరే విధంగా కార్యాచరణను వివరించారు. సుదీర్ఘకాలంగా మహిళాభ్యున్నతికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి నిలదొక్కుకునే విధంగా చేయాలనేదే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అధికారులు తోడ్పాటు అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని స్వయం సహాయక గ్రూపుల సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకుల ద్వారా వ ుహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించడం ద్వారా ఇంట్లో ఉండి ఏదైనా వ్యాపారం చేసుకోని స్వయం ఉపాధిని పొందవచ్చు అన్నారు. ఒంటరిగా వ్యాపారాలు చేయలేని మహిళలు గ్రూపులుగా కూడా వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు అన్నారు. మహిళలు అన్ని రం గాల్లో దూసుకెళ్తున్నారని వారికి చిన్నగా చేయూత ఇస్తే, ఇక వారు వెనక్కి తిరిగి చూసుకోకుండా అనుకున్నది సాధిస్తారని చెప్పారు. మహిళాలు ఆర్థికంగా ఎదిగి, మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ ఆకాక్షించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి.....

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. నేలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్మరాజు ప్రేమలత, తాను మానసిక వికలాంగురాలినని, తల్లిదండ్రులు చనిపోయారని, చాలా బీదరికంలో ఉన్నట్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసీల్దార్ నేలకొండపల్లికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం మాటూరిపేట గ్రామానికి చెందిన పానేం స్పందన, తాను బి.టెక్ చేసి, ఇంటి వద్ద ఖాళీగా ఉన్నట్లు, సత్తుపల్లి మైనారిటీ కళాశాల, హాస్టల్ నందు అవుట్ సోర్సింగ్ జాబ్స్ ఉన్నాయని నోటిఫికేషన్ వచ్చినట్లు, అందులో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన వెంకట సత్యనారాయణ, ఎన్ హెచ్-365 విస్తరణలో తనకు చెందిన సర్వే నెం. 571లో గల ఇంటి నెం. 5-12/1 కోల్పోయినట్లు, సగం మాత్రమే నష్టపరిహారం ఇచ్చారని, పరిశీలించి, మిగతా సగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం, తల్లాడ గ్రామానికి చెందిన ఎస్. రమ్యశ్రీ, తనకు వికలాంగుల పింఛన్ మంజూరు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చేయూత డిపిఎం కు రాస్తూ పరిశీలించి, తగుచర్యలకై కలెక్టర్ సూచించారు. కూసుమంచి మండలం బోటిమీది తాండ గ్రామానికి చెందిన డి. రాజేశ్వరి, తనకు డిగ్రీ బిఎస్సి నర్సింగ్ సీటు ఇప్పించుటకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కల్లూరు మండలం రెవెన్యూ పంచాయితీ సంగారెడ్డి చెరువు ఆయకట్టు లో 1.08 ఎకరాల భూమిలో 0.5 ఎకరాల భూమిని ఇతరులు ఆక్రమించుకున్నట్లు, విచారించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసీల్దార్ కు రాస్తు చట్టప్రకారం తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మండల, గ్రామ పరిధి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్ష చేయాలని ఆయన అన్నారు. వచ్చే శుక్రవారం కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం, అందరూ ఉద్యోగులకు ఎథిక్స్ పై అవగాహన కల్పించి, ప్రజలతో అధికారులు, సిబ్బంది ప్రవర్తన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరిమేలిలో అయ్యప్పల అన్నదాన సత్రానికి లక్ష విరాళం

**– అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏబిఏపి నాయకులకు అందించిన జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 4**
మండల కేంద్రంలోని మధిర రోడ్డులో గల నాగు బండి శ్రీనివాసరావు నూతన భవనం నందు అయ్యప్ప భక్తులకు అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు కె అయ్యప్ప దాసు, చీప్ కోఆర్డినేటర్ రాచర్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టీ వీ పుల్లంరాజు, బి తిరుమలరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తీకమాసంలో అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో శబరిమలై కి వస్తుంటారు. ఈ క్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం ఎరిమేలి సమీపంలో నారాయణతోడ్ లో అన్నదాన సత్రం ఏర్పాటుకు భక్తులు అధిక సంఖ్యలో విరాళాలు అందిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఏబీవీపీ జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ అన్నదాన కార్యక్రమా నికి హాజరైన జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాసు సమక్షంలో తనవంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళం అందించారు. ఈ సందంర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు దూర ప్రాంతాల నుండి వస్తుంటారని వారి సౌకర్యార్థం ఏబీవీపీ తలపెట్టిన మహత్తర కార్యక్రమాన్నికి తన వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళం అందించిన కాటేపల్లి రజనీకాంత్ ను అభినందించారు. దర్శనానికి వెళ్లే అయ్యప్ప భక్తులు క్షేమంగా వెళ్లి, అయ్యప్పను దర్శించుకుని సురక్షితంగా తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆళ్ల వెంకటేశ్వరరావు, మోటమర్రి వేణు, చల్లా శ్రీకృష్ణ, గౌరవరపు కిషోర్, భరత్, పోట్రూ కిరణ్, చారుగుండ్ల సందీప్, దోపికుంట్ల సురేష్, సాగర్, సొంగల రాంబాబు, లంక అప్పల నాయుడు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే నిర్వహింటానికి సూచనలిస్తున్న అధికారులు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్4) మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామాలలో సవ ంగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయమన్నారు. ఈ సర్వేలో ఇం టింటికి స్టికర్ అంటించే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన సింగరేణి మండల ఎంపీ డీవో జి సురేందర్.ఎన్యూమరేటర్ జాకీర్ బాబా రైల్వే స్టేషన్ రోడ్ లో శివాలయం కాలనీలో సర్వే నిర్వహిస్తుండగా ఎంపీడీవో ఇంటిని పరిశీలించి సర్వే యొక్క ప్రాముఖ్యతను,ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ నవీన్, సిఆర్పిలు విజయ్,మోతిలాల్, పంచాయతీ సిబ్బంది గౌతమ్ పాల్గొన్నారు.

## శ్రీ దుర్గ మల్లికార్జున ఆలయానికి భూ దానం

**– 10 సెంట్లు భూమిని దానం చేసిన యారం దంపతులు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
శ్రీ దుర్గ మల్లికార్జున స్వామి వారి దేవస్థానానికి 10 సెంట్ల భూమిని దానం చేశారు. పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామంలో ఎన్ఎస్పి కాలువ వద్ద కొలువైయున్న శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి వారికి యారం వెంకటేశ్వర్లు జయమ్మ దంపతులు తాళ్లపెంట రెవెన్యూ పరిధిలో పది సెంట్లు మెట్ట భూమిని విరాళాంగా రాసి భూమికి సంబంధించిన పత్రాలను ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భానోతు జగన్, యలమంచిలి రామచంద్ర రావు, పర్వతం రామకృష్ణ, కూరపాటి శ్రీను, యారం శ్రీను,ఆచంటి శ్రీను, వంగా చంద్రశేఖర్, గోదా శ్రీనివాసరావు, భానోతు క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తవ్వకాలు.. జేసీబీ స్వాధీనం

**–యదేచ్చగా మట్టి రవాణా ట్రాక్టర్‌కు 1000 నుంచి 1200 కు అమ్మకం**

**–ట్రాక్టర్లపై చర్యలు తీసుకోని మైనింగ్ అధికారులు, –చర్చనీయాంశముగా మైనింగ్ అధికారుల తీరు**





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని మహమ్మదాపురంగ్రామ రెవెన్యూలో మట్టి అక్రమ త్రవకాలు జరిగాయన్న సమాచారంతో సోమవారం మైనింగ్ గనులు,భూగర్భ శాఖ అధికారి ఏడి సాయినాథ్ ఆదేశాల మేరకు మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ మహమ్మదాపురం గ్రామ రెవెన్యూలో మట్టి అక్రమ త్రవకాలకు సంబంధించి దాడులు నిర్వహించారు. త్రవ్వ కాలకు ఉపయోగించిన జె సి బి తో పాటు ట్రాక్టర్లను గుర్తించారు. వెంటనే జెసిబి సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. జెసిబి తో పాటు ఉన్న ట్రాక్టర్లను వదిలేయడం పై స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. జెసిబి పై కేసు నమోదు చేసి సంబంధికులపై తగిన చర్యలు చేపట్టాలని వారు తెలియజేశారు. ప్రభుత్వ భూమిలో గాని, సొంత భూమిలో కానీ మట్టిని తరలించినట్లయితే మైనింగ్ అధికారుల పరిమిషన్ తీసుకోవాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారన్నారు.భూమి నాదంటూ..రైతు కటకం శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు. అక్రమంగా రైస్ మిల్లు కు తరలిస్తున్న మట్టి నా సొంత భూమిలోదని అంటూ రైస్ మిల్లు వ్యాపారిపై అతని సోదరుడు కటకం శ్రీనివాసులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదుచేసాడు. సర్వే నెంబర్ లు 146, 147,156,157,లలో అతనికి వారసత్వంగా వచ్చినటువంటి భూమి ఉన్నదని ఇప్పటివరకు కూడా క్రయవిక్రయాలు జరపలేదని ప్రస్తుతం కోర్టులో కేసు నెంబర్ ఓస్. నెంబర్ 691/2022 సదర్ కోర్టులో పెండింగ్లో ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తుల విలువ వెల్లువ

**– పరిష్కారం దిశగా అడుగులు వేయండి, – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**







**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సంద ర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని నివాసం ఉంటున్న దివ్యాంగుడైన ఆగుళ్ళ మల్లేశంకు గతంలో దివ్యాంగుల కోటా కింద అప్పటి ప్రభుత్వం టెలిఫోన్ బూత్ మంజూరు చేసిందని, రాను రాను సెల్ ఫోన్ వాడకం పెరగడంతో టెలిఫోన్ బూత్ నడవక పూర్తిగా మూసివేయడం జరిగిందని తెలిపారు. అదే ప్రదేశంలో కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నానని, రైతుబజార్ నూతన నిర్మాణంలో భాగంగా తన టెలిఫోన్ బూతును పూర్తిగా తొలగించడం వల్ల రోడ్డును పడ్డానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అక్కడ నూతనంగా నిర్మిస్తున్న వ్యాపార సముదాయంలో ఒక గదిని కేటాయించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ సాధ్య సాధ్యాలను పరిశీలి ంచాలని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని గట్టాయిగూడెం ఏడవ వార్డులో నివాసం ఉంటున్న కాల్వ సూర్యకాంతమ్మ సర్వేనెంబర్ 712/అ/నా లో 12 ఎకరాల 26 కుంటల సొంత పొలం ఉందని, ఆ పొలంలో మున్సిపల్ అధికారులు రోడ్డు మంజూరు అయిందని, తన సొంత స్థలంలో ప్రభుత్వం రోడ్డు వేయడం పై చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ సమస్య పై దృష్టి సారించాలని పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సిఫార్సు చేశారు. ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామం లో నివసిస్తున్న వడ్లకొండ భిక్షం తనకు మూడు ఎకరాల పోడు భూమి ఉందని, దానిని గత 56 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తన పెద్ద కుమారుడు భార్య చనిపోవడం వల్ల గత ఎనిమిది నెలల నుండి సాగు చేయడం లేదని, దానిని అదునుగా చేసుకొని ఫారెస్ట్ అధికారులు తమ భూమిని స్వాధీనం చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని చేసుకున్న దరఖాస్తును పరిశీలించిన ఆయన ఈ విషయం గురించి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఐటీడీఏ పీవోకు తెలిపారు. బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో నివాసం ఉంటున్న శ్రీరాముల సక్కుబాయి తను కూలీనాలీ చేసుకుని సారపాక సుందరయ్య నగర్ కాలనీలో 3.48 సెంట్లు ఇంటి స్థలం కొనుగోలు చేసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పథకం కింద తమను చేర్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన ఆయన అర్హత ఆధారంగా వివరాలు సేకరించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. జూలూ రుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో గత కొన్ని రోజు లుగా పారిశుధ్య కార్మికులకు జీతాలు రాకపోవడంతో వారు విధులకు హాజరు కాకపోవడం వల్ల గ్రామపంచాయతీలో పాఠశాలలు, హాస్పిటల్స్ వద్ద దుర్వాసన రావడంతో విద్యార్థులు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని భారతీయ గౌడ బంజారా పోరాట సమితి ఆధ్వర్యంలో ఇచ్చిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి నివేదిక సమర్పించాలని జూలూరుపాడు ఎంపీడీవో నీ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం నిర్మాణంలో గోవిందరావు సేవలు మరువలేనివి

**– చంద్రకాని గోవిందరావు దశదినకర్మ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): 1992–93లో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో, జిల్లా యాదవుల ఐక్యత కోసం యాదవ సంఘం అభివృద్ధి కోసం చంద్రకాని గోవిందరావు చేసిన కృషి మరువలేనిదని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన చంద్రకాని గోవిందరావు స్వగృహం నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో అఖిల భారత మహాసభ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, గోవిందరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారు ఉద్యోగం ఉన్నప్పటికీ, పదవీ విరమణ అయిన తర్వాత కూడా యాదవుల అభ్యున్నతి కోసం ఆలోచించేవారని, నాటి యాదవ సంఘం పెద్దలు బోళ్ల వెంకటేశ్వరరావు, అమరబోయిన సైదయ్య, మీగడ కన్నయ్య, నాటి మంత్రి సంగెం రెడ్డి సత్యనారాయణ, చిత్తారు శ్రీహరి దుబాకుల శ్రీనివాస్ లాంటి పెద్దల సహకారంతో గోవిందరావు తో పాటు నేను కూడా ఆ రోజు లలో జిల్లా అంతట పర్యటించి, గొర్రెల సంఘాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని మల్లి బాబు యాదవ్ గుర్తు చేసుకున్నారు. ఆనాడు ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేశారని, కృషి ఫలితమే ఈనాటి యాదవ సంఘం అభివృద్ధి అని తెలిపారు. యాదవ సంఘం పెద్దలమని చెప్పుకుని తిరిగే ఈనాటి నాయకులు ఆ రోజులలో కంటికి కూడా కనిపించలేదని, అలాంటి వ్యక్తి చనిపోవడం నాకు వ్యక్తిగతంగా తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్, మల్లెబోయిన శ్రీనివాస్,మేకల లక్ష్మీనారాయణ, చంద్రకాంత్ గట్టయ్య బుర్ర వెంకన్న కనక బండి కనకరాజు, కనక బండి రమేష్ మేకల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

## కొత్త కమలాపురంలో ఘనంగా శ్రీ ఎర్ర మారెమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి నవంబర్4) మండల పరిధిలోని కొత్త కమలాపురంలో శ్రీ ఎర్ర మారెమ్మ తల్లి దేవాలయం స్థాపించి, సంవత్సరం అయిన సందర్భంగా సోమవారం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవంబర్ రెండో తేదీ కార్తీక శుద్ధ పాడ్యమి శనివారం డిసెంబర్ 12 మార్గశిర శుద్ధ పాడ్యమి సోమవారం వరకు నిత్య అభిషేకాలు జరుగుతాయని దేవాలయ భక్త బృందం తెలిపారు. సోమవారం ఉదయం ప్రాతః కాల అభిషేకం,అర్చన అనంతరం లక్ష్మీ గణపతి నవగ్రహ సహిత రుద్ర చండీ హోమాం నిర్వహించారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎర్ర మారమ్మ తల్లిని దర్శనం సాయంత్రం దర్శించుకు న్నారు. ధర్మకర్తతోవిశేషాలు అడిగి,తెలుసుకున్నారు. కార్యక్రమాలన్నీ అర్చకులు పెమ్మరాజు అచ్యుత రామారావు శర్మ, నాగ సాయి శర్మ బ్రహ్మత్వంలో నిర్వహించారు. వడ్డే అనంతయ్య ధర్మకర్త ఆధ్వర్యంలో సోమవారం వడ్డే అనంతయ్య– లక్ష్మి, ముప్పారపు వెంకటేశ్వర్లు– పద్మావతి, వడ్డే రాంబాబు– పుష్ప, దేవాలయ స్థలదాత తాత సైదయ్య– స్వాతి దంపతులు పీటలపై కూర్చుని హోమ కార్యక్రవ ాలు నిర్వహించారు. శ్రీ నిఖిల్ శర్మ, నాగ సాయి శర్మ పీటలపై కూర్చున్న దంపతులచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కన్నుల పండువగా జరిగిన ఈ హోమ కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ పాల్గొని,తల్లికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.

# ఆయిల్ పామ్ పంటతో అధిక లాభాలు

**–కూలీల ఖర్చు తక్కువ..**
**–అన్నిరకాల భూములకు అనువైన పంట**
**–నీటి. వినియోగం తక్కువ**



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)... వాణిజ్య పంటలగానే ఆయిల్ పామ్ పంట సేద్యం చేయొచ్చుని,శ్రమ తక్కువ ఆదాయం ఎక్కువ వస్తుందని మండల వ్యవసాయ శాఖాధికారి డి.బాలాజీ సూర్య పత్రిక ఇంటర్వ్యూ ఆయిల్ పామ్ పంటను గురించి వివరించారు...రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రైతుకు కష్టం లేకుండా మంచి దిగుబడులు వచ్చే పంట పై రైతులకు అవగన చేస్తూ ఆయిల్ పామ్ పంట యొక్క పెట్టుబడులు,దిగుబడి,లాభాలు గురించి రైతులకు వివరిస్తున్నట్లు తెలిపారు. నీటి అవకాశం ఉన్న ప్రతీ రైతుని ప్రోత్సహించి, ఇప్పుడు ఉన్న ఆనవాయితి పంటలు కాకుండా పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంటను పెద్ద ఎత్తున రైతులను పంట సాగుపై ప్రోత్సహించాలని ప్రభుత్వం,వ్యవసాయమంత్రి తుమ్మల.నాగేశ్వరావు ఆదేశాలప్రకారం ఖమ్మం జిల్లా లో పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంటను వ్యవసాయశాఖ ద్వారా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

**పంట సాగుచేసుకుంటే రైతులకు మేలు...**
**వేసుకోవటానికి గల కారణాలు :**

1) కూలీల కొరత బాగా ఉంది, ఆయిల్ పామ్ వేసుకోవటం వలన మొక్క వేసిన తరువాత కూలీల ఖర్చు చాలా తక్కువ .
2) చీడ పీడలు కూడా చాలా తక్కువ వస్తాయి.
3) అన్ని రకాల భూములలో ఈ ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చు.
4) ఒక ఎకరం వరి కి సరిపోయే నీరు, రెండున్నర ఎకరాల ఆయిల్ పామ్ సాగుకు సరి పోతాయి.
5) ఇప్పుడు మార్కెటింగ్ కూడా ఇబ్బంది లేకుండా కొణిజర్ల లోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరి కడుతున్నారుబీ మార్కెట్ కి రైతులకు ఇబ్బంది లేదు.
6) ఆయిలపామ్ వేసిన రైతులకు,మొక్క వేసిన తరువాత,ఎరువులకు మరియు అంతర పంటకు కలిపి రైతు ప్రోత్సహకం కింద ఎకరాకు రూ4200 నేరుగా రైతు అకౌంట్ కి జామచేస్తారు. ఇలా 4 సంవత్సరాల వరకు ఇస్తారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తుంది. అవకాశం ఉన్న ప్రతి రైతు వేసుకొనే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వరావు విదేశాల నుండి ముడి పామ్ ఆయిల్ శుల్కాన్ని పెంచి దేసియ పామ్ ఆయిల్ పండించే రైతులను ప్రోత్సహించుటకు చర్యలు తీసుకోవాలి అని రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్రవ్యవసాయ శాఖ మంత్రిని కోరటం జరిగింది, కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి గేజిట్ నోటిఫికేషన్ ద్వారా ముడి పామ్ ఆయిల్ దిగుబడి శుంఖాన్ని 27.5 శాతం పెంచటం జరిగింది, 2023 సంవత్సరం జనవరి లో ఆయిల్ పామ్ గెల ధర టన్నుకు రూ.12,776 ఉండగా, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యల వలన అక్టోబర్ నెల వచ్చే సరికి రూ.19,144 టన్ను ధర పలికింది, తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగుని ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ కూడా ఆయిల్ పామ్ వేసే రైతులను గుర్తించి,వారికి ఆయిల్ పామ్ వలన లాభాలను తెలియపరిచి జిల్లా అయిల్ పామ్ సాగుని పెంచాలి అని దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూడా అయిల్ పామ్ సాగు ని ప్రోత్సహిస్తున్నారు, ఉపాధి హామీ ద్వారా అయిల్ పామ్ వేసికోదలిచిన రైతులు, వారి కుటుంబానికి తప్పకుండ 5 ఎకరాల లోపు భూమి ఉండాలి, వారికీ ఉచితంగా మొక్కలు ఇవ్వటం జరుగుతుందన్నారు. మొక్కలు ఉపాధి కూలీలతో వేయించి సంరక్షణ చేసుకున్నందుకు కూడా వారి శాఖ నుండి కొంత నగదు అందిస్తారని తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో కావూరి శ్రీనివాసరావు తనకి వున్న 12 ఎకరాలపొలం లో 7 ఎకరాలు ఆయిల్ పామ్ మొక్కలను సోమవారం నటించినట్లు తెలిపారు. ఈ రోజు కార్యక్రమం లో వ్యవసాయ శాఖ సిబ్బంది,గోద్రెజ్ కంపెనీ సిబ్బంది దుర్గా ప్రసాద్,మురళి కావూరి శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నిర్మాణాత్మక శక్తిగా, ప్రత్యామ్నాయంగా తయారవుతాం టీఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణలో 33 జిల్లాలలో పార్టీని బలోపేతం చేస్తామని, 10 ఉమ్మడి జిల్లాలలో గ్రామస్థాయి నుండి, మండల స్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని చేపడతామని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్య నారాయణ పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సమితి పార్టీ ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, ఏ పార్టీకి అనుకూలం కాదని, ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తుందని, తెలంగాణ ప్రజల ఆశలు ఆశయాలే ముఖ్య లక్ష్యమని తెలిపారు. నవంబర్ ఆరో తారీకు నుండి నవంబర్ 30 వరకు హైదరాబాదులో పార్టీ నిర్మాణాన్ని చేపడుతున్నామని, అదేవిధంగా చేరికల ప్రక్రియను కూడా చేపడుతున్నామని నరాల సత్యనారాయణ తెలియజేశారు .తెలంగాణలో ఎమ్మెల్యేలుగా గెలవాలని, ఎంపీలుగా గెలవాలని, ప్రజల పక్షాన పోరాడాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు .ఎస్సి, ఎస్టీ బీసీ, ఓ.బి.సి, మైనారిటీలను కలుపుకొని పోతామని, 40 శాతం మంది మహిళలకు టికెట్లు కేటాయిస్తామని, ఉద్యమకారులకు, బీసీలకు అత్యధిక సీట్లు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక సభ్యులు ఇటికాల మాధవి, మాలోతు సువర్ణ, మల్లు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కొదుమూరు నరసింహాస్వామి మృతికి నివాళులు



వైరాసూర్యమేజర్ న్యూస్:– వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ నివాసి కొదుమూరు నరసింహాస్వామి సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. మరణ సమాచారం తెలియగానే సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా పట్టణం, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు కొదుమూరు నరసింహాస్వామి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు మండల కార్యదర్శివర్గ సభ్యులు బొంతు సమత, మండల కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, సీనియర్ నాయకులు మల్లెంపాటి ప్రసాదరావు, వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, మధు కళాశాల ప్రిన్సిపాల్ నక్కా రాంబాబు, శీలం వెంకటనారాయణ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, బంధువులు, స్నేహితులు తదితరులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి ధానం చేశారు.

# మండల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి.....

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-పాలేరు అసెంబ్లీ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణ పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**-వెటర్నరి డాక్టర్లు ప్రతి గ్రామానికి వెళ్ళి పశువులకు వైద్యం అందించాలి**

**-డిసెంబర్ చివరి లోపు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల**

**-గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక**

**-తిరుమలాయపాలెం మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మండలంలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంప్ కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. ఈసందర్భంగా గ్రామాల వారీగా ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు జారీచేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, వరదల వల్ల నష్టపోయిన కాల్వల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పైనంపల్లి గ్రామంలోని పాఠశాల వద్ద సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరగా, జనవరి మాసంలో మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ క్రింద పాలేరు అసెంబ్లీ పరిధిలో సెంటీమీటర్ కూడా వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. డబుల్ రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా ఎక్కడైనా ఇళు పోతుంటే ఇందిరమ్మ ఇళ్ల క్రింద మంజూరు చేస్తామని, అవసరమైతే ఇంటి పట్టాలు కూడా మరోచోట అందిస్తామని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు సహకరించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు చెల్లింపులు సైతం మార్చి నాటికి పూర్తి చేస్తామని అన్నారు.పాలేరు అసెంబ్లీలోని నీటి వనరులలో పూర్తి స్థాయిలో చేప పిల్లలను విడుదల కార్యక్రమం వారాంతం నాటికి పూర్తి కావాలని అన్నారు. వెటర్నరి డాక్టర్లు తమ పరిధిలోని గ్రామాలను ప్రతి వారం కనీసం 3 సార్లు పర్యటించాలని అన్నారు. గీత కార్మికులకు అవసరమైన మేర కాటమయ్య రక్షణ కవచ కిట్లను పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఎం. వెంకటాయ పాలెంలో రైతులు డిడి లు చెల్లించారని వెంటనే ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అన్నారు .రైతులకు వరద సహాయం అందించేందుకు ఎకరానికి 600 రూపాయల లంచం ఇవ్వాలని కొంత మంది అధికారులు అడిగిన్నట్లు సమాచారం అందిందని, దీనిపై సమగ్రంగా విచారించి నివేదిక సమర్పించాలని మంత్రి ఆర్డీఓను ఆదేశించారు. ఇందులో పాల్గొన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. డిసెంబర్ చివరి నాటికి రైతు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల చేయడం జరుగుతుందని, జనవరి నెల నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తామని, దీని ద్వారానే రేషన్, రుణమాఫీ, రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు ఉంటుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లను పేదలకు మాత్రమే పంపిణీ చేయాలని, గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ఉంటుందని అన్నారు. ఒక అనర్హుడికి ఇచ్చినా ప్రభుత్వ లక్ష్యం నిర్వీర్యం అవుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం చేయాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలో పేదలు ఉంటే పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సంపన్నులు, రాజకీయ ప్రభావితం చేసే వారు కబ్జా చేసి ఉంటే వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు ప్రతివారం కనీసం రెండు సార్లు ప్రతి గ్రామానికి వెళ్ళాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. అవసరమున్న చోట విద్యుత్ పోల్స్ ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయాలని, లూజ్ వైర్లను సరి చేయాలనీ, గ్రామ కార్యదర్శులు, హెల్త్ సెక్రటరీ లు తాము పనిచేస్తున్న గ్రామంలోనే స్థానికంగా అందుబాటులో ఉండాలని, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి భవనాల నిర్మాణానికి గాను చర్యలు తీసుకోవాలని, ఉన్న అంగన్వాడి భవనాల్లో చేయాల్సిన మైనర్ మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని, అలాగే గ్రామ పంచాయతీల్లో టాయిలెట్ ల నిర్మాణం చేపట్టాలని, మండలంలోని ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ఏర్పాట్లు చేసి పూర్తి స్థాయిలో త్రాగునీరు అందించాలని, క్రీడా ప్రాంగణాలు పరిశుభ్రంగా, ఉపయోగకరంగా ఉండేందుకు గాను గ్రామంలోని యువకులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి క్రీడా ప్రాంగణాల నిర్వహణ పర్యవేక్షణ పకడ్బందీగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ వితరణ



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు-**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొల్లా రాంబాబు కూతురు కొల్లా సాయి శరణ్య పుట్టినరోజు సందర్భంగా వైరా సాయిబాబా మందిరంలో నిరుపేద మహిళల కట్టముడి నాగరాజా కు కుట్టు మిషన్ అందించారు అనంతరం జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా రెండు సంవత్సరాల కాలంలో దాదాపు నిరుపేద మహిళలకు 500 పైగా కుట్టు మిషన్లు అందించామని వారి జీవనోపాధికి తోడ్పడ్డామని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు మాత్రమే అందించామని ఉపేంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ వైస్ ప్రెసిడెంట్ కొల్లా రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు వనమ విశ్వేశ్వరరావు డాక్టరు పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు కట్ల సురేష్ మిట్టపల్లి సత్యం బాబు చెరుకూరు శ్రీనివాసరావు ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిటపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య ప్రముఖులు వనమా వేణుగోపాలరావు చారు గుండ్ల లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బీబీసీకి మరమ్మత్తు పనులు చేపట్టాలి

**- రైతులు, పలు రాజకీయ పార్టీ నాయకులు డిమాండ్**





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు మరమ్మత్తులు పనులు చేపట్టాలని రైతులు, పలు రాజకీయ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కార్యాలయం, మండల ప్రజావాణి కార్యక్రమం వద్ద నిరసన కార్యాక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీమియా, సిపిఎం గ్రామ నాయకులు దూబ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ గ్రామ నాయకులు దొప్ప ప్రసాద్ లు మాట్లాడుతూ.. ముష్టికుంట్ల సమీపం లోని బ్రాంచ్ కెనాల్ పై ఉన్న డ్రాప్ ను మూడవ లైను పనుల సౌకర్యార్థం రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు రైతులను, ఎన్ఎస్పీ అధికారులను సంప్రదించకుండా ఇష్టారాజ్యంగా కూలగొట్టారని ఆరోపించారు. ఇప్పటికే ముష్టికుంట్ల, నాగులవంచ, రామాపురం గ్రామాల వ్యవసాయ భూములలో మొక్కజోన్న సాగుకు రైతులు సన్నద్ధమయ్యారన్నారు. కెనాల్ డ్రాప్ ద్వారా 800 ఎకరాల భూమి సాగు ఆధారపడి ఉందని, నీరు అందకపోతే 500 మంది రైతులు నష్టపోతారన్నారు. ఎన్ఎస్పీ అధికారులకు గతంలో వినతి పత్రాన్ని అందజేసి సమస్యను పరిష్కారించాలని కోరామని, సంవత్సరం అవుతున్నా నేటికి సమస్య పరిష్కారం కాలేదనిఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలని అనేక సార్లు ఎన్ఎస్పీకార్యాలయం చుట్టూ తిరిగామని, రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు డ్రాప్ ను తొలగించారు కావునా ఆ సమస్య వారే పరిష్కరించాలని ఎన్ఎస్పీ అధికారులు నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారన్నారు. దీంతో రైతువేదికలోని ప్రజావాణికార్యక్రమంలో సమస్యను పరిష్కరించాలని బైఠాయించి నిరసన తెలిపామని రైతులు, నాయకులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనియెడల రైతు సంఘాలు, రాజకీయ పార్టీలతో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, కాంగ్రెస్ మండల నాయకులు షేక్ ముస్తాఫా, సిపిఎం నాయకులు షేక్ ఖాసీం, కాంగ్రెస్ యూత్ నాయకులు షేక్ చాంద్ పాషా, రైతులు బంధం వెంకన్న, షేక్ ముస్తాఫా, దారగాని రామారావు, పర్సగాని గోవర్ధన్, జానపాటి నాగేశ్వరరావు, గోద అదినారాయణ, బంధం వేణు, తూటుపల్లి రాధాకృష్ణ, దొప్ప ఉమామహేశ్వరరావు, షేక్ అబ్దుల్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## -త్వరలోనే అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ...., -ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్04):**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ,రైతన్నను రాజు చేయటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధి చంద్రుపట్ల గ్రామం లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐ కె పి) ను ప్రారంభించిన సందర్భంగా అన్నారు.ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు, రుణమాఫీ అమలు... సన్న రకం వరికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ను రైతులకు అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో అర్హులకు ఇందిరమ్మ ఇల్ల నిర్మాణాలు త్వరలో చెపట్టటం జరుగుతుంది తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యక్రమాన్ని ఆర్డిఓ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భ ంగా చంద్రుపట్ల గ్రామానికి సంబంధించిన సమస్యలను కాంగ్రెస్ నాయకులు రైతులు ఎమ్మెల్యేకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ సి చైర్మన్ భాగం నీరజ దేవి ప్రభాకర్ చౌదరి అధికారులు తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్ ,వ్యవసాయ శాఖ అధికారులు,ఐ సి డి ఎస్ అధికారులు, సొసైటీ డైరెక్టర్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతులు తరితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం సాకారంతో ఉచిత చేప పిల్లలు పంపిణీ

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
చింతకాని మండలం నేరడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే మత్స్యశాఖ సొసైటీ కి ఉచితంగా అందజేసిన చేప పిల్లలను గ్రామంలో గల చెరువులో వదిలారు. మత్స్య కార్మికుల కు అండగా రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమని గ్రామం మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కార్మికుల యొక్క కుటుంబాలు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు పులిపాటి వీరభద్ర పులిపాటి బాబు మట్టా రవి మట్టా మల్లయ్య పులిపాటి శేషగిరి పులిపాటి శ్రీను షేక్ దస్తగిరి మట్టా నరసింహారావు బండి నాగేష్ అన్నపురెడ్డి గురవయ్య మట్టా ఉపేందర్ మత్స్యశాఖ సిబ్బంది భాను ప్రసాద్ నవీన్ తదితరులు పాల్గొన్నారు



# అతి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు

## -ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 4 :**
మండల పరిధి చంద్రుపట్ల గ్రామం లో సోమవారం సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐ కే పీ) ను సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానందులు లాంచింగ్ గా ప్రారంభించారు అందులో భాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు, రైతు ఋణ మాఫీ అమలు చేస్తున్నామని సన్న రకం వరి క్వింటాకు రూ 500 రూపాయలు బోనస్ ను రైతులకు అందిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు త్వరలో చెపట్టటం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజనల్ అధికారి రాజేంద్రగౌడ్ కల్లూరు ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తహసిల్దార్ పులి సాంబశివుడు ఎంపీడీఓ, చంద్రశేఖర్ ఎంపీ ఓ శ్రీనివాసరావు వ్యవసాయ అధికారిణి యం రూప ఏఈవోలు ప్రభుత్వ అధికారులు, సొసైటీ సీఈవో దేవరపల్లి మురలీకృష్ణ మాజీ ఎంపీటీసీ మహిళా సభ్యురాలు కుక్కా నాగమ్మ నాయకులు కుక్కా వేలాద్రి సొసైటీ డైరెక్టర్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతు సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్ల ఎంపిక





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
ఈనెల 3, 4 తేదీలలో ఖమ్మం జిల్లా బోనకల్ లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పురుష, మహిళా జట్ల ఎంపిక సెలక్షన్ అబ్జర్వర్ టి శేషగిరి నేతృత్వంలో జరిగింది. బాల్ బ్యాడ్మింటన్ క్రీడ లో అత్యంత ప్రతిభ కనబరిచిన 10 మంది పురుషులు, 10 మంది మహిళా క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 8, 9, 10 తేదీలలో వరంగల్ జిల్లాలోని హనుమకొండ లోని జేఎన్ఎస్ గ్రౌండ్ నందు జరిగే 70 రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో పురుష, మహిళా జట్లు తమ సత్తా చాటనున్నట్లు బాల్ బ్యాడ్మింటన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అమరేశి లింగయ్య లు తెలిపారు.

# రైతుల రక్షణకే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ..

## -తెలంగాణ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం.. రాందాస్ నాయక్

## -సింగరేణి(కారేపల్లి) మండలంలోని సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించిన వైరా,ఇల్లందు ఎమ్మెల్యేలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్4 ) తెలంగాణ రాష్ట్రంలో రైతులను మోసం చేస్తున్న దళారీ వ్యవస్థ. ఆరు కాలం కష్టపడిన రైతుకి చివరకు మిగిలేది అప్పులే.రైతును దళారుల నుండి రక్షణ,పంటకు మద్దతు ధర కల్పించటానికి ప్రభుత్వం పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, కోరం కనకయ్యలు అన్నారు. సోమవారం కారేపల్లిలోని లక్ష్మీప్రియ కోటక్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యేలు ప్రారంభించారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతుకు మద్దరు ధర కల్పించటానికి ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. పత్తి పింజ పొడువును బట్టి రూ.7121 నుంచి రూ.7521 ఇస్తుందన్నారు. రైతు సోదరులు మధ్యదళారుల అశ్రయించకుండా నేరుగా సీసీఐలో పత్తిని అమ్ముకోవాలని కోరారు. అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా తక్కువ ధరలకు కొంటూ రైతులను మోసం చేయాలని చూస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పత్తికి అమ్మకం అర్హత, తక్పట్టి, సీసీఐ ద్వారా చెల్లింపు సేవలను తెలుసుకొనుటకు వాట్సాప్ నెంబర్ 8897281111 వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బాణోత్ రాంబాబు, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీడీవో సురేందర్, తహసీల్ధార్ సంపత్ కుమార్, ఏవో అశోక్‌కుమార్, సిఐ తిరుపతి రెడ్డి, ఎస్సై రాజారామ్, స్పెషల్ గ్రేట్ కార్యదర్శి సుచిత్ర, గ్రేడ్ 3 కార్యదర్శి ఈ నరేష్ కుమార్, సూపర్వైజర్ ఎన్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, పెద్దబోయిన ఉమాశంకర్, బానోత్ దేవ్లా నాయక్, గుగులోత్ భీముడు, దారావత్ భద్రునాయక్, మల్లెల నాగేశ్వరరావు, ఎండి హనీఫ్, సోసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, దేగల ఉపేందర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నారాయణ ఒలంపియాడ్ విద్యార్థులు ఎంపిక

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
నగరం లోని కవిరాజ్ నగర్ వీధి 13 లో గల నారాయణ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. రగ్బీ గేమ్ అండర్- 14 విభాగంలో ఎస్. అమూల్య జా యిస్, ఇ .వరుణ్, కృషిత, యు కీర్తన్ బాబు, స్కేటింగ్ గెమ్ అండర్ -14 విభాగంలో దారా మిదిలేష్, బాస్కెట్ బాల్ గెమ్ అండర్ 14 విభాగంలో కే చరణ్ నాయుడు, ఉష అండర్ -17 విభాగంలో జి .సాత్విక్ నాయుడు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నారాయణ విద్యాసంస్థల ఏ జీ ఎం, ఎస్.యెగరాంకీ హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. అమలోద్భవి మాట్లాడుతూ, నారాయణ పాఠశాల విద్యతో పాటు క్రీడారంగంలో తమ ప్రతిభను కనబరిచే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ డి న్ మాధవరావు, రాజ్ కుమార్ ,ఎ.ఓ కిషోర్ పిఈటి చందు తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





# హరిహర క్షేత్రానికి కార్తీక శోభ..

## -భక్తులతో కిక్కిరిసిన శైవ క్షేత్రం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల కేంద్రంలో హరిహర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఉప దేవా లయంగా ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని కార్తీక్ శోభ వెలువెరిసింది. ఈ సందర్భంగా భక్తులతో ఆలయం కిక్కిరి సింది. భక్తులు తెల్లవారుజాము నుండే పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి



అసౌకర్యాలు కలగకుండా మేనేజర్ పాకల వెంకటరమణ పర్య వేక్షణలో సిబ్బంది అన్ని ఏర్పాటు చేశారు. స్వావి ংవారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, గోత్రనామ చనలు, ధూప సేవ, నాగ హారతి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రాం గణంలో నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని హెచ్సీఎస్ కంపెనీ వారు ఏర్పాటు చేశారు. కార్తీక మాసంలో శైవ క్షేత్రంలో అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తే పుణ్యం ఫలం దక్కు తుందని విశ్వాసంతో భక్తులు వేలాదిమంది అన్నప్రసాదాన్ని స్వీకరి ంచారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పుష్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్న ప్రసాద వితరణ, చండీ హెూమం, స్వామి వారి కళ్యాణం జరుపబడుతుందని, ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ముం దుగా వారి వివరాలను నమోదు కొరకు 9959108107ను సంప్రదించాలన్నారు.

---

# మాట తప్పినందుకే పోరాటం

## - పూర్తి వేతనాలు చెల్లించకపోతే సమ్మె కైనా సిద్ధమే
## - సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి

**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )-**
మినీ టీచర్ నుంచి మెయిన్ టీచర్లుగా అప్ గ్రేడ్ అయి ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్ల విషయంలో పూర్తి జీతాలు అమలు చేయకుండా ప్రభుత్వం మాట తప్పినందువలన పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయకపోతే సమ్మె చేయటానికి కూడా అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లు సిద్ధమేనని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రమోషన్ పొందిన అంగన్వాడి టీచర్లకు పూర్తి వేతనాలు చెల్లించాలని హెల్పర్ పోస్ట్ లను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ ,హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి మాట్లాడారు. సమస్యను పరిష్కారం చేయకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు అబద్దాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి దృష్టికి, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు సమస్యను తీసుకెళ్లిన వారికి చీమకుట్టినట్టైనా లేదని పేర్కొన్నారు.66 ఆర్థిక శాఖలో అప్డేట్ కాలేదని సమాధానం చెబుతున్న అధికారులు ఆర్థిక శాఖ ఏమైనా ఆకాశంలో ఉందా? లేక పక్క దేశంలో ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సచివాలయంలోనే ఆర్థిక శాఖ ఉందని అదే సచివాలయంలో ముఖ్యమంత్రి ,ఆర్థిక మంత్రి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉంటున్నారని తాముండే చోట ఉన్న ఆర్థిక శాఖ తోటి సంప్రదించి సమస్యను పరిష్కారం చేయటానికి పది నెలలు సమయం ఎందుకు పడుతుందో మంత్రి సమాధానం చెప్పాలని సిఐటియు డిమాండ్ చేసింది. అబద్ధాలను, కుంటి సాకులను వెతుకుతూ 10 నెలలుగా అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు .ఇప్పటికైనా మోసకారి మాటలు కట్టిపెట్టి అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతాలు చెల్లించాలని హెల్పర్లను నియమించాలని డిమాండ్ చేశారు .లేకపోతే సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు .ఒకవైపు కేంద్రంలోని బిజె.పి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ అదే బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో ఐసిడిఎస్ ను బలహీన పరచాలని, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని రాష్ట్రప్రభుత్వం కుట్రలు చేస్తుందని సిఐటియు



విమర్శించింది. ఐసిడిఎస్ బలహీనపరచటంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే రకమైన వైఖరిని అనుసరి స్తున్నాయని సిఐటియు పేర్కొన్నది. కేంద్రం ఐసిడిఎస్ కు బడ్జెట్ కోత పెడుతుంటే రాష్ట్ర ప్రభుత్వము గాని ,రాష్ట్రంలోని ఎంపీలు గాని ఎందుకు నోరు మెదక్టం లేదని ప్రశ్నించారు.7 ఐసిడిఎస్ కు నష్టం కలిగించే విధంగా ఎటువంటి విధివిధానాలు రూపొందించకుండానే క్రచ్ సెంటర్ల ఏర్పాటు ప్రస్తుతం పని చేస్తున్న టీచర్లు హెల్పర్లను భయాందోళన గురిచేస్తుందని సిఐటియు పేర్కొన్నది. పది నెలల కాలంలో ఐసిడిఎస్ లో నెలకొన్న ఏ ఒక్క సమస్యను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేకపోయిందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన రీతిలో స్పందించకపోతే తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. హెల్పర్లు లేని అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు గంటల పాటు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలతో కూడిన వింత పత్రాన్ని అందజేశారు. సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాస్తానని పేర్కొన్నారు. కాళీ పోస్టులు భర్తీ చేయాలని అందుకు అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. హెల్పర్లు లేకుండా బిఎల్ఓ డ్యూటీ కేటాయించబడిన అంగన్వాడీ టీచర్ల జాబితాను మండలాల వారీగా అందజేస్తే సంబంధిత మండలాల తాహాశీల్ దార్ తో మాట్లాడి వారికి బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు .ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కె సత్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవేణి, సూరమ్మ, జిల్లా కమిటీ సభ్యులు భాను, సావిత్రి ,లక్ష్మీ దుర్గ ,చంద్రకళ రమణ ,జ్యోతి ఇతరులు పాల్గొన్నారు.

---

# 8న కాచనపల్లిలోజరిగే అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయండి

## - సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి నరేష్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-**
1991 మే 29న గుండాల మండలం కాచినపల్లి గ్రామంలో దగ్గర ఎన్కౌంటర్ పేరుతో హత్య గావించబడిన కామ్రేడ్స్ కోటన్న, నంబూరి సీతారామారావు, నోముల పరశురాములు, సుసేన, చింతా లక్ష్మిలను స్మరించుకుంటూ ఈ నెల 8వ తేదీన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల, ఆళ్లపల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో కాచన పల్లి గ్రామంలో జరిగే వర్ధంతి సభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, గుండాల మండల కార్యదర్శి అరేంనరేష్, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శిపర్శక రవి పిలుపునిచ్చారు. సోమవారం కొడవటంచ, యాపలగడ్డ గ్రామలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వీరు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం అనేకమంది తమ అమూల్యమైనటువంటి ప్రాణాలు అర్పించారని వారి ఆశయలసాధన కోసం ప్రతి కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు.నవంబర్ 01 నుండి 09వ తేదీ వరకు జరిగే అమరవీరుల వర్ధంతి సభల సందర్భంగా మం డలంలో గ్రామ గ్రామాన అమరులను స్మరించుకుంటూ అమరులకు ఘనంగా నివాళులర్పించాలని కోరారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆరుగ్యారంటీల అమల్లో పూర్తిగా విఫలమైందని రానున్న కాలంలో ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకు లు వజ్జ ఎర్రయ్య, ఈసం కృష్ణన్న,ఈసం మల్లయ్య, పటేల్ యానయ్య, వజ్జ మంగయ్య, ఈసం కృష్ణ, ఈసం రమేష్, ఆరెం రామారావు, ఆరెం సమ్మయ్య,ఈసం ఆనంద్, చీమల సుంద్రావు, చీమల వసంతారావు, ఈసం బాబు, ఈసం రామచంద్రయ్య , ఈ సం సాంబారావు తదితరులు పాల్గొన్నారు.

---

# రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు వినూత్న కార్యాచరణ

## - జంతువుల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అంటించిన పోలీసులు



**జూలూరుపాడు ,సూర్య(మేజర్ న్యూస్)**
రోడ్డు ప్రమాదాల నివారణకై జూ లూరుపాడు పోలీసులు వినూత్న కార్యాచరణ చేపట్టారు. మండల కేంద్రంలో ప్రధాన జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు సంభవిం చకుండా రోడ్లపై సంచరించే,ఆవులు,ఎద్దులు, గేదల కొమ్ములకు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రాసేన రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ బానోత్ రాణా ప్రతాప్ కలిసి రేడియం స్టికర్స్ ను అతికించారు.రాత్రి సమయంలో పనులు ముగించుకున్న రైతులు తమ గేదెలు,ఆవులు ఎద్దులును రోడ్లపై తోలుకురావడం లేదా వదిలేయడం వలన రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు పశువులు కనిపించక,ఆకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చి ప్రమాదవశాత్తు ఢీ కొట్టడం వలన వాహనదారులు తీవ్గాయాల పాలవుతున్నారని,ఒక్కోసారి ప్రమా దంలొ వాహనదారులు చనిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు.భారీ వాహనాలు ఢీ కొట్ట డంతో పశువులు చనిపోవడంతో రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుదని తెలిపారు. పశువులకు రేడియం స్టిక్కర్స్ అతికించడం జరిగిం దని అన్నారు.జూలూరుపాడులొ ఆవులు, గేదెలు కలిగివున్న రైతులందరూ మీ పశువులకు రేడియమ్ తో కూడిన పెయింట్ గాని స్టిక్కర్స్ అతికించుకొవాలని సూచించారు.తద్వారా రోడ్డు ప్రమాదాలను నివా రించవచ్చునని అన్నారు.రాత్రి వేళల్లో పశువులను రోడ్డు పైకి వదలవద్దని,పశువుల వల్ల వాహన దారులకు రోడ్డు ప్రమాదం సంభవిస్తే పశువుల యజమానిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబ డతాయని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి,ఎస్సై రాణా ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలొ హెడ్ కానిస్టేబుల్ దయానంద్,సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 05 నవంబర్ 2024

# పెండింగ్ ధాన్యం విలువ రూ'కోటి

**-గడువు ముగిసిన మిల్లర్ పై నో యాక్షన్.**
**-చర్యలు తీసుకునేందుకు అధికారులు వినకడుగు**
**-చర్చనీయాంశంగా మారిన కష్టం మిల్లింగ్ రైస్ వ్యవహారం.**

వైరాసూర్యమేజర్ న్యూస్::
పైసా ఖర్చు లేదు ప్రభుత్వం నుండి తీసుకొనే ధాన్యానికి నో గ్యారెంటీ అసలే లేదు. రైస్ మిల్లుల్లో బియ్యం మర పట్టించే సామర్థ్యం కంటే ఎక్కువ స్థాయిలో ప్రభుత్వమే మిల్లర్ కు ధాన్యం సరఫరా చేసింది. ఇంకేముంది సదరు మిల్లర్ ఆడింది ఆట పాడిందే పాటగా మారింది. ఏలాంటి షూరిటీ గ్యారెంటీ లేకుండా ప్రభుత్వం ఇచ్చిన ధాన్యంలో ఏం చెక్కా సదరు మిల్లర్ విక్రయించేసాడు. అయినప్పటికీ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. కష్టం మిల్లింగ్ రైస్ డెలివరీ ఇవ్వాల్సిన ధాన్యం విలువ లక్షా కాదు రెండు లక్షలు కాదు. ఏకంగా కోటి రూపాయలు పైనే ఉంటుంది అయినా అధికారులు ఇంకా ఉదాసీనంగా వ్యవహరించడం విశేషం. గత నెల 31వ తేదీన ప్రభుత్వం పొడిగించిన గడువు ముగిసిన సదరు మిల్లర్ నేటి వరకు ప్రభుత్వానికి బియ్యం సరఫరా చేయలేదు. ఇది వైరా నియోజకవర్గం కొణిజర్ల లో ఉన్న శ్రీ శ్రీనివాస రైస్ మిల్ యజమాని నిర్వాకం ఇంత జరిగినా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ ధాన్యం విలువ రూ" కోటి పై మాటే కొణిజర్ల లోని శ్రీనివాస రైస్ మిల్లర్స్ కనీసం మిల్లింగ్ చేయాల్సిన ధాన్యం విలువ సుమారు ఒక కోటి రూపాయలు పైగానే ఉంటుంది గత ఖరీఫ్ సీజన్లో ఈ మిల్లుకు ప్రభుత్వం 11600 క్వింటాల ధాన్యాన్ని కష్టం మిల్లింగ్ చేసేందుకు అప్పగించింది. అయితే 7250 క్వింటాళ్ల ధాన్యమును సదరు మిల్లర్ మన పట్టించి ప్రభుత్వానికి బియ్యం సరఫరా చేశారు. అయితే మిగతా



మిగిలిన 4350 క్వింటాల ధాన్యానికి సంబంధించిన బియ్యంను గత రెండు నెలలుగా ఇవ్వకుండా సదరు మిల్లర్ తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్లో ఈ మిల్లర్కు ప్రభుత్వం 1062, 1001 1010 తదితర రకాల ధాన్యమును సరఫరా చేసింది ప్రభుత్వం మార్కెట్లో ఈ ధాన్యం సంబంధించి ఒక క్వింటా ధర 2300 నుంచి 2,350 వరకు పలుకుతుంది. ఈ లెక్కల ప్రకారం శ్రీ శ్రీనివాస రైస్ మిల్లర్ ప్రభుత్వంకు మర ఆడించి ఇవ్వాల్సిన 4350 క్వింటాల ధాన్యం విలువ ప్రస్తుత మార్కెట్లో కోటి రూపాయల పైనే ఉంటుంది. అయినప్పటికీ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు ఈ వ్యవహారంపై పౌరసరఫరాల శాఖ ఉన్నత అధికారులు దృష్టి సారిం చడం లేదు దీంతో సదరు మిల్లర్ ప్రభుత్వానికి బియ్యాన్ని సరఫరా చేయకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారులు స్పందించి కోటి రూపాయల విలువైన ధాన్యమును గోల్మాల్ చేసిన మిల్లర్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కమీషన్ 12 లక్షలు స్వాహా..?

## - గ్రీవిన్స్ లో పిర్యాదు చేసిన బాధితులు, - వెంటనే విచారణకు ఆదేశించిన కలెక్టర్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
తప్పుడు పత్రాలతో కల్లూరు సహకార సంఘం సీఈవో గా జాయిన్ అయి ధాన్యం కొనుగోలు కమీషన్ 12 లక్షలు స్వాహా చేశాడని కల్లూరు మండలం పుల్లయ్య బంజర కు చెందిన తోట ప్రవీణ్ సోమవారం గ్రీవిన్స్ లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా తోట ప్రవీణ్ మాట్లాడుతూ... తాను ఎల్.ఎస్.సి.ఎస్ కల్లూరు నందు ఫిబ్రవరి 2, 2019 నుండి జనవరి 5, 2024 వరకు డైలీ వేజ్ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించానన్నారు. కల్లూరు సహకార సంఘంలో ప్రస్తుతం సీఈవో గా బీరవల్లి శ్రీనివాసరావు ఏప్రిల్ 6 2006 నా స్టాఫ్ అసిస్టెంట్ గా జాయిన్ అయ్యానని తెలిపాడని ఆరోపించారు. 2022 సీఈవో రిటైర్మెంట్ కావడం వలన సంఘ పాలకవర్గం తీర్మానం మేరకు సీఈఓ గా ఎన్నుకోబడినానని బీరెల్లి శ్రీనివాసరావు తెలియజేశాడని తెలిపారు. కానీ బీరవల్లి శ్రీనివాసరావు సబ్ స్టాఫ్ గా ఉద్యోగంలో జాయిన్ అయ్యాడని గత నాలుగు సంవత్సరాల నుండి ప్యాడి కమిషన్ రూపంలో వచ్చిన సొమ్మును మాకు ఇవ్వకుండా ఇచ్చినట్లు చూపించి ఉద్దేశపూర్వకంగానే పాలకవర్గాన్ని కూడా మోసం చేశాడని ఆరోపించారు. కమిషన్ గురించి అడిగినప్పుడు సమాధానం దాటవేస్తూ బెదిరింపులకు గురి చేశాడని, మీ దిక్కున్న కాడ చెప్పుకో పొమ్మని మానసికంగా వేధించడం వల్లనే విధులనుండి వైదొలిగానని తెలిపారు. ధాన్యం కొనుగోలులో వచ్చిన కమిషన్ 12 లక్షల రూపాయలను బీరవల్లి శ్రీనివాసరావు స్వహా చేసేసాడని ఆరోపించారు. ఏప్రిల్ 6, 2006న క్లర్కుగా జాయిన్ అయ్యానని శ్రీనివాసరావు లిఖితపూర్వకంగా రాసిచ్చాడని తెలిపారు. ఇట్టి విషయమై పలు దిన పత్రికలలో ప్రచురితమైందన్నారు. 2021లో మమ్ములను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన జీవో 44 ను కూడా



అమలుపరచకుండా మాకు తీవ్ర అన్యాయం చేశాడని ఆరోపించారు. బీరవల్లి శ్రీనివాసరావు ఉద్దేశపూర్వకంగానే ఫోర్జరీ చేసి, సర్వీస్ రికార్డును ట్యాంపరింగ్ చేసి, ఉద్యోగం చేయకుండా బెదిరింపులకు గురిచేసి మాకు రావలసిన ధాన్యం కొనుగోలు కమిషన్ 12 లక్షలు స్వాహా చేసిన విషయమై పూర్తిస్థాయి విచారణ జరిపి సదరు శ్రీనివాసరావుపై చట్టరీత్యా చర్యలు తీసుకో వాలన్నారు. కేవలం శ్రీనివాసరావు ద్వారానే నష్టపోయిన తోట ప్రవీణ్, నల్లగట్ల రాజేష్ లకు కోల్పోయిన ఉద్యోగాన్ని కల్పించి, ధాన్యం కొనుగోలు కమిషన్ ఇప్పించాలని కలెక్టర్ ను వేడుకున్నారు. ఇట్టి విషయమై కలెక్టర్ వెంటనే విచారణ చేయాలని డిసిఓ ను ఆదేశించారు.

# పాటిబండ్ల కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



ఖమ్మం కార్పొరేషన్ బ్యాంక్ కాలనీకి చెందిన ప్రముఖ డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్ మాతృమూర్తి పాటిబండ్ల రాణి ప్రమీల ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి చేరుకుని రాణి ప్రమీల చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుని, సుదర్శన్, రత్నాకర్ ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, పాటిబండ్ల ప్రసాద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గోపవరం సొసైటీ రైతులకు కొత్తగా రుణాలు అందజేసిన సొసైటీ చైర్మన్ - అక్కిరెడ్డి

ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-



మండల పరిధిలోని పెద్ద గోపవరం సొసైటీ పరిధిలో కొత్తగా రైతు లకు 28 లక్షల 60 వేల రూపాయలు కొత్త రుణాలను సహకార బ్యాంకు ద్వారా సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి బ్యాంకు మేనేజర్ దివ్య చేతుల మీదగా రైతులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ జానీ, సీఈఓ వీరారెడ్డి, ప్రసాదు,,రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం..




ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్,కాస్మోటిక్స్ చార్జీలు పెంచడం పట్ల గురుకుల పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ సోమవారం వర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ చావా జ్యోతి సమావేశం ఏర్పాటు చేశారు,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీస్ బీసీలకు మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు విద్యార్థులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా జ్యోతి, పర మేశ్వరి, ఖమ్మం జిల్లా ఇన్చార్జి కోట లోకేష్, జి.బాబురావు ,గొల్ల మందల శ్రీనివాస్, పొట్ట పింజర చిట్టిబాబు, పోతుల సుదర్శన్ ,ముత్యాల రాజు,,వెంకట్రావు,మాతంగి అనిల్ కుమార్, కిరణ్ కుమార్ ,చాపలమడుగు కోటేశ్వరరావు,రాము, ఎస్.మోహనరావు,వ ఇల్లంగి పూర్ణిమ,ఇనపనూరి నాగేశ్వరరావు,నపనూరి రవి, ముల్లంగి లాజరు, ఎస్.ముత్యాలరావు,ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న యువనేత గోపీని ఖమ్మం రూరల్ మండలం ఎం.వి. పాలెం లోని అతని ఇంటివద్ద పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కూసుమంచి మండలం లోక్యాతండా గ్రామానికి చెందిన జర్పుల మోతీలాల్ కుమారుని వివాహానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

## ఎంపీ కార్యాలయంలో కొప్పుల చంద్రశేఖర్ జన్మదినోత్సవం

### - కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన రామ సహాయం రఘురాం రెడ్డి





ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ జన్మదినోత్సవం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగింది. ఎంపీ రఘురాంరెడ్డి సమక్షంలో కొప్పుల చంద్రశేఖర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ కు ఎంపీ కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో జీవించాలని రఘురా ంరెడ్డి చంద్రశేఖర్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సుడిగాలి కిషన్ రావు, పొట్ల యుగంధర్, వి.పట్టాభి, రవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్రంలో కనుమరుగైంది

### -మూసీ వద్ద ఇళ్లు కూలగొట్టే అధికారం ఎవరు ఇచ్చారు
### -బీజేపీ జాతీయ నాయకులు గోలి మధుసూధన్ రెడ్డి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగైపోందని బీజేపీ జాతీయ నాయకులు గోలి మధుసూధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని అన్నారు.ఆరు గ్యారంటీలు ఎప్పటి వరకు అమలు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య వారి శాఖల మధ్య సమన్వయం లేదని అన్నారు.పేద వారి ఇళ్లు కూలగొట్టే ప్రభుత్వంను ఎక్కడా చూడలేదని అన్నారు.మూసీ వద్ద ఇళ్లు కూల గొట్టే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. రైతాంగం సమస్యల పై బీజేపీ పార్టీ తరుపున ఉద్యమానికి నడుం బిగిస్తామని అన్నారు. జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి ఇంటింటా వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండ గట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం నేలకొండపల్లి మండల సభ్యత్వం నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,మన్నె కృష్ణారావు, వెలిగేటి గిరి,వెంకటేష్, సతీష్,పురాణం సుధాకర్,కొండ హర్ష,గోపి, సాయి పాల్గొన్నారు.

# సిసిఆర్ జిల్లా కోఆర్డినేటర్‌గా కోటా రవిచంద్ర భూపాల్

### -సి.సి.ఆర్ ద్వారా విద్యార్థులలో స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి అవకాశాలు







మధిర, సూర్య మేజర్ న్యూస్:

కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్( సిసిఆర్ ) ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గా రాయపట్నం గ్రామానికి చెందిన కోట రవిచంద్ర భూపాల్ ను నియమిస్తూ ఆ సంస్థ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ మంచికట్ల ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కోఆర్డినేటర్ గా నియామకమైనందుకు పలువురు కోటా రవిచంద్ర భూపాల్ కుఅభినందనలు తెలియజేశారు. నేషనల్ ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ (సి టి ఇ) ద్వారా విద్యార్థులలో స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించి, సాఫ్ట్వేర్ రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు అనిల్ కుమార్ మంచి కట్ల తెలిపారు. సోమవారం ఖమ్మం జిల్లా మధిర లోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో సాఫ్ట్వేర్, ఐ.టి, మరియు నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ వంటి ఆధునిక కోర్సులు, ఇంటంషిప్పు మరియు ఉద్యోగ అవకాశాలపై ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఐ.ఐ. టి. రూర్కే, ముంబై యూనివర్సిటీ, ఐఏఎస్ అకాడమీ పై ఆయన విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి టి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సిసిఆర్ అంతర్గత సమావేశం లో నూతనంగా జాయి న్ అయినా లీడర్లకు ఐడీ కార్డులు అపాయింట్మెంట్ లెటర్లు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సి సి ఆర్ సంస్థ సీనియర్ లెర్నింగ్ మేనేజర్ రాజేష్ బింగి మరియు కొత్తగా నియమితులైన సభ్యులు పాల్గొన్నారు.

# కుమ్మరుల ఐక్యత చాటుదాం...!

### - కులగణనలో కుమ్మరి అని మాత్రమే రాద్దాం
### - జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్



ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కులగణన కార్యక్రమంలో కుమ్మరులంతా పాల్గొని ఐక్యత చాటాలని శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎన్టీఆర్ మార్గ్ లోని వారి కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో జరిగిన కుటుంబ సర్వేల్లో బీసీ, బీసీ బి, శాలివాహన ప్రజాపతి అని ఇలా ఒక్కొక్కరు ఒక్కోలాగా నమోదు చేయడం వల్లన తమ బలం ఇంత అని ఖచ్చితంగా చూపించలేకపోయమన్నారు. ప్రస్తుతం జరగన న్న కులగణనలో కుమ్మర కులస్తులం అని ఖచ్చితంగా పొందుపర్చి తమ బలం, ఐక్యత చాటుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతి ఒక్క కుమ్మర కులస్తులు దీనిని గమనించి పాటించాలని కోరారు. దీని వల్ల భవిష్యత్తులో తమ కులానికి మరిన్ని ప్రయోజనాలు నమకూరుతాయని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు సిల్వర్ జనార్ధన్, చలిగంటి బిక్షమయ్య, చలగంటి శ్రీనివాస్, కోరంపల్లి శ్రీనివాస్, బుచ్చి రాములు, చంటి రాధాకృష్ణ, కొత్తపల్లి సర్వయ్య, గుమ్మడిదల వెంకటనారాయణ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.